# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 27, మే 2023 | 16 పేజీలు


## సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేయాలి



16లో...

## హిందూ ధర్మో సర్వతో ముఖ్య వికాసానికి ఆలయాలు ముఖ్య సాధనాలు



2లో...

### మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త: కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో ముగ్గురు అమ్మవార్లతో శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి దేవతా మూర్తులతో కొలువదీరి మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవం శుక్రవారం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.



2 లో..

## అంతా కల్తీ మాయ

- దుకాణాలలో గడువు దాటిన వస్తువుల విక్రయాలు
- కిరాణా దుకాణాలలో ఎలాంటి లేబుల్స్ లేకనే ప్యాకెట్లలో అమ్మకాలు
- అధిక రేట్లకు ఆహార పదార్థాలు విక్రయాలు అనారోగ్యం పాలవుతున్న ప్రజలు
- తనిఖీలు చేయని అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఆహార పదార్థాలు మొదలుకొని పప్పులు, నూనెతో పాటు అనేక వస్తువులతో పాటు కల్తీ చేస్తూ, ఎలాంటి లేబుల్ లేకుండా విక్రయాలు చేయడంతో ప్రజలు అనారోగ్యంకు గుర్రైతున్నారు. జగిత్యాల జిల్లాలో అనేక హోటళ్లు, టిపిన్ సెంటర్లు, బిర్యాని సెంటర్లుతో పాటు కిరాణం దుకాణాలు ఇతర దుకాణాలలో కల్తీ చేస్తూ విక్రయాలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం తనిఖీలు చేయక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## 31న శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



మంత్రి గంగుల కమలాకర్

2వ పేజీలో...

కరీంనగర్ ప్రభాతవార్త: వైఖానసం ఆగమ శాస్త్రం ప్రకారం కరీంనగర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వడివడిగా అడుగులు పడుతున్నాయని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గత సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో భూకర్షణం కార్యక్రమాన్ని నిర్వహించగా శుక్రవారం గోనివేదనం కార్యక్రమాన్ని కరీంనగర్‌లోని పద్మనగర్‌లో నిర్వహించారు. జూబ్లీహిల్స్ టిటిడి ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

## అధిక ఎండల నుండి జాగ్రత్త వహిస్తూ పోలీస్ విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



16లో...




# అంతా కల్తీ మాయ

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెటుపల్లి, ధర్మపురి, రాయికల్ 5 మున్సిపాలిటీలో 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు ఏర్పడ్డాయి.కాగా ఆయా ప్రాంతాలలో అనేక హోటళ్లు,బిర్యాని సెంటర్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,కిరాణం దుకాణాలు అనేకంగా ఉన్నాయి.కాగా ప్రతి దుకాణాలలో వంట నూనె,పప్పులు,అల్లం పేస్టు,పిండి పదార్ధాలు అనేక వస్తువులలో కల్తీ జరుగుతుంది.హోటళ్లలో బిర్యాని,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తక్కువ రేట్లకు మాంస పదార్థాలు,కూరగాయలు,తెప్పించికొని ఆహార పదార్థాలు తయారుచేసి విక్రయిస్తున్నారు.మిగిలిన పోయిన ఆహార పదార్థాలను ఫ్రిడ్జ్‌లలో పెట్టి మరో రోజు ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అలాగే స్వీట్స్ షాపులు,బేకరీలు,టీస్టాల్‌లలో రసాయనిక చాయ పొడితో టీ తయారు చేస్తున్నారు.అంతే కాకుండా పండ్లు విక్రయించే వారు పండ్లు త్వరగా పక్వానికీ (పండటానికి) కార్బైడ్ ఇతర రసాయనాలు కలిపి పండ్లు త్వరగా పండటానికి ఉపయోగిస్తున్నారు. రసాయనాలు, కలర్స్ కలిపి ప్రజలకు విక్రయిస్తున్నారు.కొన్ని ప్రాంతాలలో పాలల్లో కల్తీ కలుపుతున్నట్లు సమాచారం.అలాగే ఇంత జరుగుతున్న కనీసం ఫుడ్ సప్తె ఆహార పదార్థాల కల్తీపై ప్రచారం నిర్వహించడం గానీ,అవగాహన కల్పించడం లేదు.మార్కెట్‌లోకి వస్తున్న కల్తీ ఆహార పదార్థాలను ప్రజలు కొనుగోలు చేయడంతో అనారోగ్య పాలవుతున్నారు.జగిత్యాల జిల్లాలో ఎక్కడ ఫుడ్ క్వాలీటి తనిఖీలు నిర్వహించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనె వాడడం,వాడిన నూనెనే మళ్లీ వాడుతున్నారు. అలాగే మటన్,చికెన్ సెంటర్లలో ఎలాంటి తనిఖీలు చేయకపోవడంతో మృతి చెందిన వాటినే వధించి మాంస విక్రయాలు చేస్తున్నారని దీంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. హోటళ్లలో సంబంధిత అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఆహార పదార్థాలు క్వాంటిటీగా ఇవ్వడం లేదని,ధరలు మాత్రం అధికంగా పెట్టి,ముక్కుపిండి వసూలు చేస్తున్నారని,అలాగే బిర్యాని సెంటర్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చికెన్ సెంటర్ల నుండి వ్యర్ధ పదార్థాలను (పేగులు)తో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తయారుచేసి విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. హోటళ్లు టిపిన్ సెంటర్లలో భోజనం,బిర్యాని టిపిన్‌లు,క్వాంటిటీ తక్కువ ఇవ్వడమే కాకుండా అధిక రేట్లకు విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హోటళ్లలో బిర్యాని సెంటర్లలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో, టిఫిన్ సెంటర్లలో కిరాణం దుకాణాలలో ఇంత కల్తీ జరిగి విక్రయాలు చేస్తున్నా, హోటళ్లలో భోజనాలు,టిఫిన్‌లలో క్వాంటిటీ లేకున్నా అధిక ధరలకు విక్రయిస్తున్నా భోజన పదార్థాలు ఆహారంగా ఇస్తున్నా,సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,హోటళ్లు,బిర్యాని సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు,కిరాణ షాపులు,ఫ్రూట్ షాపులలో తనిఖీలు నిర్వహించి కల్తీలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలని పలువురు పేర్కొంటున్నారు.

# హిందూ ధర్మో సర్వతోముఖ వికాసానికి ఆలయాలు ముఖ్య సాధనాలు

మొదటి పేజి తురువాయి..

హంపి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్య, హంపి విరూపాక్ష, విద్యారణ్య భారతి స్వామిజీ ఆధ్వర్యంలో ఉదయం శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు లక్ష్మీ గణపతి, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్లకు జగదుర్గుల కరకములచే పంచామృతాభిషేకం జరిగింది. స్వస్తి పుణ్యావాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీగణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ఆయన సతీమణి బండి అపర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ.. శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికత్సోవ వేడుకలు జరుపుకోవడం దేవాలయ ప్రాశస్త్యం నలుమూలల విస్తరించడం శుభకరమన్నారు. జ్ఞానవిజ్ఞాన ఉన్నతికి ఉత్తమ సాధన రంగాలైన ఆలయాల సర్వతో ముఖాభివృద్ధికి హిందువులంతా నిరంతరం కృషి చేయాలన్నారు. సామాన్యులకు మనసు నిలవడానికి భక్తి, విగ్రహారాదన ఎంతో ముఖ్యమన్నారు. మానవ హృదయాన్ని దేవాలయంగా సత్యాలయంగా, ధర్మాలయంగా రూపొందించడానికి దేవాలయం అత్యవసరమని, ఆలయాలు



మానవాత్మను జాగృతం చేసే మాతృ నిలయాలన్నారు. అనంతరం సాయంత్రం వేళ సుహాసినిలచే సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం చేపట్టారు. శ్రీ మహాశక్తి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు బండ సుమ, కొలగాని శ్రీనివాస్, కచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్

**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది బలిదానాలకు పాల్పడి అమరులయ్యారని, వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ధి ఉత్సవాల సన్నాహక సమీక్షా సమావేశం ప్రజాప్రతినిధులతో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది అమరులయ్యారని గుర్తుచేశారు. స్వరాష్ట్రం కోసం 1200మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు ప్రజలకు తెలియజేయాల్సి ఉందన్నారు. జూన్ 2నుంచి 22వ తేదీ వరకు రోజుకో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలిపారు. కాళేశ్వరం జలాలతో మానకొండూర్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వంగా కృషి చేస్తున్నందున వారికి ఒకరోజును కేటాయించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. 21న సాయంత్రం మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను



నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకుతామని తెలిపారు. స్వరాష్ట్రం కోసం 1200మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు ప్రజలకు తెలియజేయాల్సి ఉందన్నారు. జూన్ 2నుంచి 22వ తేదీ వరకు రోజుకో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న సాయంత్రం మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకుతామని ఈ వేడుకలను విజయవంతం చేయడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే రసమయి పిలుపునిచ్చారు. ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో నర్సింహులపల్లి గ్రామంలో శుక్రవారం రోజున శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా 250 మంది రోగులను పరీక్షించి మందులు కూడా పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించి డా.జొన్నల శ్రీనివాస్ ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మేన్నేని స్వర్ణలతరాజనర్సింగారావు,జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతికృష్ణారావు,భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్,స్థానిక సర్పంచ్ ఏగుర్ల తిరుపతి,హాస్పిటల్ సిబ్బంది డా.ఆఫ్షీన్ నాజ్,ప్రభాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 31న శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

మొదటి పేజి తురువాయి..



శ్రీవారి గర్భాలయం నిర్మించే ప్రతిపాధిత స్థలంలో గోమాతను, గోదూడను తీసుకువచ్చి భూకర్షణంలో భాగంగా వెదజెల్లిన నవధాన్యాల మొలకలను తినిపించి, గర్భాలయం నిర్మించే స్థలాన్ని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, తోట రాములు, సుంకి శాల సంపత్‌రావు, గంప రమేష్, ఒంటెల సత్యనారాయణరెడ్డి, వంగల పవన్, నేతి రవివర్మ, మిడిదొడ్డి నవీన్, ఉప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా కొవ్వత్తుల నివాళి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారిణి, ప్రముఖ గాయని బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా బిఎస్పీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో కొవ్వత్తులతో శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ కొంత మంది రౌడీల చేత, గుండాల చేత, రాజకీయ నాయకుల హస్తంతో బెల్లి లలితను 17 ముక్కలుగా తన శరీరాన్ని నరికి వేసి భువనగిరి బావుల్లో పడేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణను సాధించుకోవాలని 1990లో ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో ఆధిపత్య భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కాలుకు గజ్జ కట్టి తన గలాన్ని విప్పుతూ, పెత్తందారులకు, దొరలకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారని, లలిత వర్ధంతి సందర్భంగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భువనగిరి పట్టణాన్ని లలిత భువనగిరి అని పెడుతామని వాగ్దానం చేసినట్లు, అదేవిధంగా లలిత జన్మదినంను రాష్ట్ర పండుగగా ఆమోదిస్తామని తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నల్లగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతూర్ అనిల్, కోశాధికారి ఎండి.రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, ఓదెల అధ్యక్షులు పల్లె ప్రశాంత్ తదితరులున్నారు.

## ఎస్సీ వసతి గృహ భవనాల నిర్మాణం కోసం రూ.4 కోట్లు నిధులు మంజూరు

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలో ఎస్సీ వసతి గృహ భవనాల నిర్మాణం కోసం రూ.4 కోట్లు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫోన్ ద్వారా తెలిపారు.ధర్మపురి మండల కేంద్రంలో నిర్మించనున్న వసతి గృహానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని,పెగడపల్లిలో ఎస్సీ వసతి గృహ భవన నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు.



## జగిత్యాల రూరల్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై సుధాకర్‌ను తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సధాకర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.జగిత్యాల రూరల్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలతో మమేకమవుతూ ఎస్సై సధాకర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారనే ఆశాభావాన్ని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి వ్యక్తం చేశారు.



# కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని నియంత్రించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్

రామడుగు (ప్రభాతవార్త):

రాష్ట్రంలో ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే అమలులోకి తేవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు రాష్ట్రంలో ఫీజులనియంత్రణ చట్టం లేకపోవడం దానార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిలువుదోపిడి చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు వారు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యా అందాలంటే వారు ఉన్నత చదువులు చదువుకోవాలన్న అందరికి విద్యా సమానంగా అందించాలనే సామాజిక బాధ్యతతో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పైన విద్యారంగం పట్ల అనుభవం ఉన్న



వ్యక్తులను మేధావులను విద్యార్థి సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఆ టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఐఐటిల పేరుతో విద్యా సంస్థల యాజమానులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ పాఠశాలలో అడ్మిషన్ చేయిం చుకుంటున్న విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడి చేస్తున్న అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యా సంస్థలపై ప్రత్యేక దాడులు చేసి ఫీజుల దోపిడిని అడ్డుకుంటామని రమేష్ హెచ్చరించారు.

# బిసిలకు లక్ష రూపాయల పేరుతో ప్రభుత్వం కొత్త డ్రామా

## - పులి ఆంజనేయులు గౌడ్

రామడుగు (ప్రభాతవార్త):

రాష్ట్రంలో బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి మరోసారి తెలంగాణ బిసి ప్రజలను మోసం చేయడానికి కొత్త డ్రామాకు తెర తీశాడని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ విమర్శించారు. జిల్లాకు చెందిన బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ గాఢ నిద్రలో మునిగి బిసి లకు తీవ్ర అన్యాయం చేస్తూ బిసి కార్పుని కేవలం ఓట్లకు మాత్రమే వాడుకుని పబ్బం గడుపుతున్నాడని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటివరకు బిసి కార్పోరేషన్ ద్వారా కనీసం 10% కూడా రుణాలు ఇవ్వలేని తెలంగాణ ప్రభుత్వం కేవలం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పేరుతోమభ్య పెడుతున్నారని ఆరోపించారు. గతంలో



బిసిలకు గొల్ల కురుమలకు గొర్లపంపిణి పేరుతో కొందరికి మాత్రమే పంపిణి చేసి, మళ్లీ వారిని మర్చిపోయారని అలాగే బిసిలందరికి మోసం చేయడానికి ముఖ్యమంత్రి డ్రామాకి గంగుల కమలాకర్ తానా అంటే తందాన అని భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి గంగుల కమలాకర్ సొంత జిల్లా పరిధిలో కనీసం బిసిలకు బ్యాంకులో కూడా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయలేని అసమర్థత మంత్రి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే బిసిలకు అన్ని విధాల న్యాయం చేకూరిందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు.

# రైతులకు అందుబాటులో జనుము, జిలుగు విత్తనాలు

## -యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న

ఇబ్రహీంపట్నం - (ప్రభాతవార్త :

రైతులకు అందుబాటులో జనుము, జిలు విత్తనాలు సిద్ధం చేసినట్లు ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న తెలిపారు. యామాపూర్ సహకార సంఘంలో శుక్రవారం జనుము, జిలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ మేరకు చైర్మెన్ రాజన్న మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపైన రూ.2వేల 408గల జిలుగు విత్తనాలు రూ.843కు 30కిలోల సంచి వస్తుందని, జనుము రూ.3వేల 5వందలకు బదులు సబ్సిడిపై రూ.1225లకే 40కిలోల సంచి వస్తుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో నాయకులు తలారి ఆనంద్, జోరిగం మహేష్, విండో డైరెక్టర్ కనుక నాగేష్, రైతులు క్యాతం తిరుపతి, సిఇఒ నేమూరి మహేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1లో నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఏరియా ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన గని ఫిట్ కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ 11వ ఇంక్లయిన్‌కు వచ్చే నూతన రోడ్డు వల్ల కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. 2వ ఇంక్లయిన్, 5వ ఇంక్లయిన్ ఉండే బ్రిడ్జి మీదుగా వచ్చే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు. 190/240మస్టర్లు నిండిన బదిలీ వర్కర్స్‌కు వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఇవ్వాలని, ఆర్జీ 1 ఏరియాలోని సర్ఫేస్ ఖాళీలను గుర్తించి వెంటనే ఆ పోస్టులను సినియారిటీ ప్రకారం భర్తీ చేయాలని, కార్మికులకు నూతన మరుగుదొడ్లు, లాకర్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, గనిలో వెంటిలేషన్



సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, వికాస్ కుమార్, కృష్ణ, సాగర్, నాగరాజు, శ్రీనివాస్, జగన్మోహన్, మహేష్బాబు, జి.శ్రీనివాస్, తాళ్ల సంపత్, స్వప్న, ఆంజనేయులు, పృథ్వీరాజ్, ఓదెలు, శ్రీకాంత్, సురేష్, కొమ్ము శ్రీనివాస్, జంగ రవీందర్, ఉప్పు శంకర్, కొండ శ్రీనివాస్, వి.శ్రీనివాస్, దయ్యాల విజయ్, కిరణ్, శ్రీకాంత్, రమేష్, ముకేష్, వెంకటేష్ తదితరులున్నారు.

# ఘనంగా బిజెపి విజయోత్సవ సంబురాలు

మల్లాపూర్ - (ప్రభాతవార్త :

ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న తరుణంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబురాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజలు, రైతులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల వారు సంక్షేమంగా ఉన్నారాని వారి సంక్షేమం కోసం ప్రధాని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ, నాయకులు గడ్డం నవీన్, గుయ్య శ్రీశైల మల్లేష్, కుర్మ రాజరెడ్డి, సాయన్న, దేవన్న, రాజగౌడ్, స్వామి, రాజేందర్, వెంకటేష్, ఎర్ర లక్ష్మి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి జిఎం దంపతుల సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తంగ్రిడిని కొల్పోయి నిరుపేద యువతి కోమల వివాహానికి సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ దంపతులు 19900 రూపాయల విలువజేసే సామగ్రిని అందజేశారు. 50 కేజీల బియ్యం, మేకప్ కిట్, పట్టు చీర, పెళ్లి సామాన్లు, స్టీల్ సామగ్రి అందించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఏరియా సర్వే ఆఫీసర్ ప్రభాకర్, కన్వీనర్ శంకరయ్య, కుటుంబ సభ్యులు రాజేశం, మల్లయ్య, సత్యనారాయణ, రాంబాబు, విజయానంద్, దుర్గయ్య, మహిళా సేవా దళ్ విజయమ్మ, నర్మద, లక్ష్మి, అరుణ, స్వరూప, రాణి, శైలజ తదితరులున్నారు.

# నీడ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు

## - నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.




నీడ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ తెలిపారు. నీడ ఏర్పడి ఏడు వసంతాలు పూర్తి చేసుకొని ఎనిమిదవ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీడ గత ఏడు సంవత్సరాలుగా నిరుపేదలకు 4 ఇండ్లు కట్టించిందని తెలిపారు. డయాలసిస్ పేషంట్‌లకు పెన్షన్ ఇస్తుందని, ఎంతో మంది నిరుపేద పేషంట్‌లకు 7 సంవత్సరాలుగా ఆసరాగా నిలుస్తున్నామని తెలిపారు. ఇది కేవలం దాతల సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ నీడ పేష్యంట్లకు అందించే ప్రతీ పైసా సామాజిక మాధ్యమాల ద్వారా అందరికీ తెలపడంతోపాటు ప్రతి సంవత్సరం ఆడిటింగ్ చేయిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా నీడ అంతే నిజాయితీతో పని చేస్తుందని, భవిష్యత్‌లో పేద విద్యార్థుల చదువు కోసం పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు, శ్రేయోభిలాషులకు, అండగా నిలుస్తున్న రామగుండం ఎమ్మెల్యే చందర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నీడ సలహాదారుడు బాలరాజ్‌కుమార్, నీడ శాశ్వత సభ్యులు ఎంచర్ల మహేష్, గోపగోని నవీన్ గౌడ్, బొల్ల చంద్రశేఖర్ తదితరులున్నారు.

## అఖిలపక్ష బంద్ విజయవంతం

తిరుమలగిరి 26 ప్రభాతవార్త



ప్రతిపక్ష ప్రజాసంఘ, ఎమ్మార్పీఎస్ నాయకులపై ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తున్న అఖిలపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం తిరుమలగిరి పట్టణ బంద్ విజయవంతమైందని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేశారు. నిరసన వ్యక్తం చేయడానికి రోడ్ల మీదకు వచ్చిన అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.నరేష్, పేరాల వీరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుకూరి సోమన్న, శ్రీనులను, బిజెపి నాయకులను అరెస్టు చేసి నాగారం, అర్వపల్లి, సూర్యాపేట, ఆత్మకూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంద్‌కు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపార వర్గాలకు పట్టణ ప్రజలకు అఖిలపక్ష కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ

తిరుమలగిరి 26 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సంకేపల్లి మహేందర్‌రెడ్డి-వసుధ 34వ వివాహ మహోత్సవం సందర్భంగా రోహిణి కార్తె మాసం మండు టెండలో వేసవి తాపానికి గురవుతున్న వృద్ధులకు, ప్రయాణికులకు, స్థానిక ప్రజానీకానికి దాహార్తి తీర్చడానికి దాత మహేందర్‌రెడ్డి అందించిన రాగి జావా, చల్లని మంచినీళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల అరెస్టు

నాగారం 26 ప్రభాతవార్త



తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు నాయకులను అరెస్టు చేసి నాగారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దీనదయాళ్, బిజెపి తిరుమలగిరి టౌన్ ప్రెసిడెంట్ వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు, బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మూల వెంకట్‌రెడ్డి, బిజెపి గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్, తీపిరెడ్డి సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి తన్నీరు హరీస్‌రావుకు ఆరోగ్యశ్రీ సిబ్బంది వినతి

వేములపల్లి, మే 26 ప్రభాతవార్త

గత 15ఏళ్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించిన ఆరోగ్యమిత్రలను తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ఉంచాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఆరోగ్యమిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా కేడర్ కల్పించాలని కనీస వేతనం రూ.28వేలు అందించడంతోపాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలోకోరారు. కార్యక్రమంలో పేరెల్లి శేఖర్, ఇందిరారాణి, బషీర్, సుజాత సుధాకర్ సాలయ్య జుబేదా సునీత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేసే ఆరాచకాలను ప్రశ్నిస్తూనే ఉంటా : వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న

తుంగతుర్తి 26 ప్రభాతవార్త



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నియోజరవర్గంలో చేసే ఆరాచకాలను ఎప్పటి కప్పుడు ప్రశ్నిస్తూ ఉంటానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు కాబడిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను పరామర్శించి మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అఖిలపక్ష నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో పాటు అడ్వకేట్ యుగేందర్‌పై దాడిని నిరసిస్తూ తిరుమలగిరిలో చేపట్టిన బంద్ ప్రజల నుండి వర్తక సంఘాల నుండి స్పందన వచ్చిందని అన్నారు. దళిత బంద్‌లో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే పరుష పదజాలం వాడారని అన్నారు. అఖిలపక్షం నిర్వహించిన బంద్‌లో పాల్గొన్న నాయకులను బేషరతుగా విడుదల చేయాలన్నారు. అఖిలపక్ష నాయకులను ముందుస్తుగా ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి సాయంత్రం వరకు కూడా విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతో హత్యలు, ఆరాచకాలు, ఇసుక మాఫీయాను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. మండల కేంద్రంలో రైతు హత్య కావించబడితే ఇప్పటి వరకు నేరస్తులను అరెస్టు చేయకపోవడం విడ్డూరమన్నారు. దొంగల పట్ల నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పోలీసులు వారిని వదిలి ఉద్యమకారులను అరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని అన్నారు. నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ మొత్తం అధికార పార్టీ కను సన్నలలో పనిచేస్తుందని ఆరోపించారు. మాదిగ జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే కిషోర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మాదిగ జాతి, యువత ఆలోచించాలన్నారు. దళిత బంధు పథకంలో జరిగిన అన్యాయాన్ని అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ప్రజల కోసం తాను ఎప్పుడు ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. పదవుల కోసం తాను ఎప్పుడు ప్రయత్నం చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన పాటల రూపంలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టిపి మండల అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, నాయకులు మందుల రాము, ఏపూరి యాకన్న, దున్నపోతుల చంద్రశేఖర్, మందుల రుషి, దిలీప్‌నాయుడు, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం నాయకుల ముందస్తు అరెస్టు

తుంగతుర్తి 26 ప్రభాతవార్త



తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ దళిత నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, అఖిలపక్ష నాయకుడిపై చేసిన భౌతిక దాడికి నిరసనగా శుక్రవారం తిరుమలగిరిలో అఖిలపక్షం నాయకులు తలపెట్టిన పట్టణ బంద్‌కు పోలీసులు అనుమతి నిరాకరించి బంద్‌లో పాల్గొనడానికి వెళ్తున్న అఖిలపక్షం నాయకులను ముందస్తు అరెస్టు చేసి తుంగతుర్తి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాం, బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా మాట్లాడుతూ అఖిలపక్షం తలపెట్టిన తిరుమలగిరి బంద్‌లో భాగంగా వెళ్తున్న అఖిలపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా స్వామ్యాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని విమర్శించారు. ప్రజలు, నాయకులపై దాడులు చేయిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దళితులు, అఖిలపక్షం నాయకులకు ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గాజుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బిఎస్పీ మండల అధ్యక్షులు నవీన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య, సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, సారగుండ్ల సిద్దయ్య, పాల్వాయి వెంకన్న, సునీల్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేయాలి

శాలిగౌరారం 26 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వంగమర్తిలో బిఆర్ఎస్ గ్రామశాఖ కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, అయితగోని వెంకన్నగౌడ్ హాజరై మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి అత్యధిక మెజార్టితో గెలిపించా లని తెలిపారు. కావున గ్రామశాఖ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డేగల మహేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కందుల అనిత, మార్కెట్ డైరెక్టర్ సకినాల నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు డేగల ఎలీషా, వార్డుమెంబర్లు రూపని యాదగిరి, చిలుకూరి లక్ష్మయ్య, ముఖ్య నాయకులు ఐలపాక నాగరాజు, బండమీది రమేష్, బూత్కూరి అంతిరెడ్డి, బెల్లి మహేష్, రూపని రాంమూర్తి, ఐలపాక శ్రీను, పోలపాక చింటు, గడ్డిపర్తి అశోక్, గట్టు జానకిరాములు, చందు, జాని, శివ, ప్రశాంత్, సునిల్, సంపత్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

తుంగతుర్తి 26 ప్రభాతవార్త

మే 30న నల్గొండలో జరిగే మాజీ ప్రజా ప్రతినిధుల 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తుంగతుర్తి మాజీ ఎంపిపి, మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిధిలోని బండరామారం గ్రామంలో శుక్రవారం సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం 4వ మహాసభ ఈ నెల 30వ తేదిన నల్గొండలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుశేందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి నల్గొండలోని శాసన సభ్యులందరూ హాజరవుతున్న ఈ మహాసభను పార్టీలకు అతీతంగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గట్టు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్‌లు గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# ఆరిజిన్ డైరీ నిర్వాకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

వెల్గటూర్,ప్రభాతవార్త :

బెల్లంపల్లి ఆరిజిన్ డైరీ నిర్వాకులు ఆదినారాయణ రెడ్డి,బోడపాటి శైలజ అలియాస్ షెజలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని నేతకాని సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఒక దళిత ఎమ్మెల్యే కావడంతో తనను అభాసుపాలు చేయనికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. ఆరిజిన్ డైరీ మోసాలను బయట పెట్టినందుకే అసత్యారోపణలు చేస్తున్నారని, ఆయన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక



రాజకీయ వేధింపులకు గురి చేస్తూ, డైరీ నిర్వాకులు ఆదినారాయణ రెడ్డి,శైలజ రెడ్డి అగ్రకులానికి చెందిన వారు కావడంతో ఇటీవల హైదరాబాద్‌లో ఎమ్మెల్యే చిన్నయ్యపై ఆరోపణలు చేస్తూ ప్లెక్సీలు కట్టి మనోవేదనకు గురిచేయడం బాధాకరం అన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై చేసిన నిరాధారమైన ఆరోపణలు నిరూపించకుంటే వారిని వొదిలిపెట్టేది లేదని సత్యనారాయణ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, జగిత్యాల యూత్ విభాగం అధ్యక్షులు దుర్గం రవీంధర్, ఆదేశాల మేరకు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మండల అధ్యక్షుడు సత్య నారాయణ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు కేశవ్, గోగు దేవేంధర్, రాగుల మల్లేష్, బండారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సందీప్

### సన్మానించిన మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ఎస్సైగా ఎస్.సందీప్ బదిలీపై రాగా శుక్రవారం శ్రీము త్యాల పోచమ్మ,నల్లపోచమ్మ ఆల యాన్ని దర్శించుకుని అనం తరం బుగ్గారం ఎస్సైగా బాధ్య తలు స్వీక రించారు. అనంతరం వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్, బుగ్గారం మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్ కళ్యాణి అకాడమీ హైట్స్ పాఠశాల ప్రిన్సిపల్ దూడ జీవన్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ బుగ్గారం పట్టణ అధ్యక్షులు నక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వినియోగించుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూనెటి సంపత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు గ్రామ సమస్యలతో ఆయా శాఖ అధికారులను నిలదీశారు. పలు అంశాలపై చర్చించారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతున్న రైతులకు ఇంక డబ్బులు పడడం పందిళ్ల ఎంపీటీసీలు అన్నారు. గత సంవత్సరంలో కొనుగోలు ప్రక్రియలో ఐకెపిలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగింది. అని నిబంధనల విరుద్ధంగా 43 తో కొనుగోలు చేసారని సర్పంచ్ బైరం రమేష్ ఆధారాలతో సభలో ఎంపీపీ ఎంపీపీకి ఫిర్యాదు చేసారు. గత సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసిన పనులు ఎందుకు కావడం లేదుని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాంపేట ఎంపీటీసీ గూడెం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మీర్జంపేట్ గ్రామంలో అధికంగా బెల్ట్ షాపులు ఉన్నాయని వాటిని నియంత్రించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూనెటి సంపత్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ఈజీఎఫ్ పనులను వినియోగంజుకోవాలని, గ్రామాలలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని వారు కోరారు. ఎండలు తీవ్రతంగా ఉండడంతో ఉపాధి కూలీలకు మంచినీటి,నీడ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతి నిధులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్, తహసీల్దార్ ఆనుపమ, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శంకరపట్నం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### -- ముగ్గురికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం శివారులో శుక్రవారం జాతీయ రహదారిపై ఓ టిఎస్ఆర్టీసి అద్దె బస్సు కారును ఢీకొన్న ఘటనలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని గ్రామస్థులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. హుజురాబాద్ వైపు నుండి కరీంనగర్ వైపుకు వేములవాడకు వెళ్తున్న సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామానికి చెందిన ఖమ్మం మల్లేశం, వేములవాడకు చెందిన చేను శ్రీనివాస్ వేములవాడకు బయలుదేరిన మార్గమధ్యంలోని కేశవపట్నం శివారులో మొలంగూర్ నల్ల వెంకయ్య పల్లె క్రాస్ సమీపాన జాతీయ రహదారిపై ఓ చెట్టు పడి ఉండడంతో దానిని, కారు తప్పించబోగా సిరిసిల్ల డిపోకు టిఎస్ఆర్‌టిసి అద్దె బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలు, ముగ్గురికి గాయాలై పెను ప్రమాదం తప్పిందని, క్షతగాత్రులను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు.

## విత్తన విక్రయదారులపై విజిలెన్స్ అధికారుల దాడులు

ఎలిగేడు,ప్రభాతవార్త :




శుక్రవారం ఎలిగేడు మండఅల కేంద్రంలో ఉన్న విత్తన దుకాణాలను జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి యం.ఉమాపతిలు తనిఖీ చేయడం జరిగినది. ఇట్టి తనికీ నకిలీ విత్తనాలు గురించి చేస్తూ,సంబంధిత పత్రాలను ,స్టాక్ రిజిస్టర్,బిల్లు బుక్కులు కూడా పరిశీలించడం జరిగింది. నకిలీ విత్తనాలు ఏమి లేవని నిర్ధారణ అయినది. నకిలీ విత్తనాలు అమ్మవద్దని సూచించడం జరిగింది. ఇందులో రాఘవేంద్ర సీడ్ దుకాణం,శ్రీ సాయి సీడ్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది.

## చిగురుమామిడి మండలానికి 12లక్షలతో 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు పంపిణీ

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఫ్యాక్స్ చైర్మెన్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో ప్రతి సీజన్‌లో వేలాది క్వింటాళ్ళ వరి ధాన్య సేకరణలో సింగిల్‌విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోల్లు జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే ఇట్టి కేంద్రాల్లోకి రైతులు ధాన్యం తెచ్చిన తర్వాత అకాల వర్షాల కారణంగా పడే ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. రైతుల కష్టాలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చిగురుమామిడి మండలానికి సుమారు 12లక్షల రూపాయల విలువ గల 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు శుక్రవారం రోజున పంపిణీ చేసినట్లు



ఇందులో ప్యాడీ క్లీనర్లు సింగిల్ విండోకు 12, ఐకేపీకి 03, డీసీఎంఎస్‌కు 05 చొప్పున కెటాయించినట్లు సింగిల్‌విండో చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు చైర్మెన్ రమణారెడ్డి, ఐకేపీ అధికారులు, డీసీఎంఎస్ అధికారులు, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిత, వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోరండ్లలో ఘనంగా పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని పోరండ్ల గ్రామంలో పోచమ్మ పున: ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవంను సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో గ్రామస్థులు పోచమ్మబోనాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమేత్తుకోని డప్పు చప్పులు శివ సత్తుల నృత్యాలతో ఉరేగింపుగా ఆలయానికి వెళ్లి పోచమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్నారు. ఊరంతా చల్లగా ఉండాలని పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అర్చకులు శేశాచారీ, శ్రీధర చారీ పాల్గొన్నారు

## ఇదిలాపూర్ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఇదిలాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ గోర్ల దేవేందర్ శుక్రవారం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరాడు. ఉపసర్పంచ్ దేవేందర్‌తో పాటు ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరగా ఆ పార్టీ కండువా కప్పి గోపగోని సారయ్యగౌడ్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉండగా రైతు కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రస్తుతము ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పండించిన వరి ధాన్యమును కొనుగోళ్ల పేర ధాన్యంలో కోతలు విధిస్తూ నిర్వాహకులు, మిల్లర్లు ఇబ్బందులు పెడుతుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారు, అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల పంట రుణము ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అవుతుంది అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చింతకుంట విజయరమణారావు అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్, నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి, బంగారు రమేష్, మాదాసు సతీష్, అల్లంల దేవేందర్, సన్నాయి టెంకము శివరామకృష్ణ, మెట్టు శ్యామ్ తదితరులు ఉన్నారు.

మెటుపల్లి వార్త

# దరఖాస్తుల స్వీకరణ

## -- తహశీల్దార్ శ్రీనివాస్ రావు

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇండ్లు లేని పేద కుటుంబాలకు, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు కేటాయింపు కోసం దర ఖాస్తులను స్వీక రించ నున్నట్లు శంకర పట్నం తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహశీల్దార్ పూర్తి వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇండ్లు లేని పేద కుటుంబాలకు, అర్హులైన వారికి స్థలాలను కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో నేటి నుండి 29 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో గ్రామ ప్రజలు, తమ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

# 19వ వార్డులలో కంటి వెలుగు ముగింపు సందర్భంగా వైద్య సిబ్బందికి సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ డివిజన్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో కంటి వెలుగు ముగింపు సందర్భంగా డాక్టర్స్ ను, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆర్పీలను, వారి సిబ్బందిని అందర్ని గొప్పగా గౌరవించుకుని వారికి శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. 19వ తారీకు, ఒకటో నెల 2023 లో ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం తో ముగిసింది. ఎంతో మంది ప్రజలను కంటి వెలుగు వైద్య పరీక్షలు నిర్వహించి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో దాదాపు 5800 కంటి అద్దాలను ఇవ్వడం జరిగిందని, దాదాపు 24 వేల మందిని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. దగ్గర చూపు, దూరం చూపు, వృద్ధులకు, చేనేత కార్మికులకు ఎంతో మంది కులవృత్తులు చేసుకునే వారికి కంటి చూపు తగ్గడంతో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ కి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, డాక్టర్లు వీరాస్వామి, శివ, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో భాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డి

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెంద్రు నారాయణ రెడ్డి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో భాధపడుతుండగా విషయం తెలుసుకొని వెంటనే వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి.ఈ సంధర్భంగా భాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట ఎంపీపీ ఆరెల్లి దేవక్క,మల్లేష్,బాపు రెడ్డి,రమేష్,రాజేష్,మహెందర్,ఫయామ్ ఉన్నారు.

# బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు బిజెపి కార్యకర్తలు వివరించాలి

## -బిజెపి మండల ఇంచార్జి సురభి నవీన్‌కుమార్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో జరిగిన వైఫల్యాలను ప్రజలకు బిజెపి కార్యకర్తలు వివరించి ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని బిజెపి మండల ఇంచార్జి సురభి నవీన్‌కుమార్ తెలిపారు. మహాజన సంపర్క అభియాన్‌ను పురష్క రించుకుని బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని కొనరావుపేట గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి మండల ఇంచార్జి సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు నిరుద్యోగ భృతి, ఋణమాఫీ, ఫ్యాక్టరీ పునః ప్రారంభం, ఎమ్మెల్యే రాసిచ్చిన బాండ్ పేపర్‌లోని అంశాలు నెరవేర్చాలని, కొండ్రికర్ల వాగుపై బ్రిడ్జి పూర్తి చేయాలని తదితర అంశాలను అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పల్లెప్రకృతి వనం, వైకుంఠ దామం, రైతు వేదికలు, సిసి రోడ్డులు, ఉచిత బియ్యం, కరోనా వాక్సిన్‌లు, ఉజ్వల యోజన కింద సిలిండర్లు పంపిణీ, రైతులకు పిఎం కిసాన్ ద్వారా రూ.6వేలు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునఃప్రారంభం, ఎరువులపై ఒక లక్ష కోట్ల సబ్సిడి, ఫసాల్ భీమా రాష్ట్రంలో అమలు చేయాలని వంటి కార్యక్రమాలను ఈనెల 30 నుంచి జూన్ 30వరకు బిజెపి పార్టీ సూచన మేరకు ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారు జనార్ధన్‌రెడ్డి, పీసు రాజేంధర్‌రెడ్డి, బోగ గంగాధర్, బైర అవినాష్, వెంకటేష్, మల్లేష్, సురేష్, సాయిలు, దుర్గ ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17, 18 వార్డులో డ్రైనేజీలు, రోడ్డు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలను పరిశుభ్రం చేసి వార్డులోని పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన రోడ్డు డ్రైన్ సమస్యలను అతి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జుగురు సదానందం, బొద్దుల అరుణ రవీందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ..ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్‌కు చెందిన విట్టంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, పిఆర్టీయు రాష్ట్ర కార్యదర్శి తులసి నరే ంద్ర(వేణు) గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా మృతుడు నరేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మెట్‌పల్లి పట్టణంలోని తన నివాసంలో అస్వస్థతకు గురై మృతి చెందాడు. కాగా ఆయన అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. అతని మృతి పట్ల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు సంతాపం తెలిపారు.

### ఉపాధ్యాయ నేతకు ఎమ్మెల్సీ నివాళి..

పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పిఆర్టీయు రాష్ట్ర కార్యదర్శి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తులసి నరే ంద్ర(వేణు) అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అనందరావు, ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.

# పాలిసెట్ -2023ఫలితాల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పాలిసెట్ -2023ఫలితాల్లో కోరుట్లకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పట్టణంలోని స్థానిక అక్షర స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎక్కల్‌దేవి వ్యోమకేష్ రాష్ట్ర స్థాయిలో 50వ ర్యాంక్, వేముల భవజ్ఞ 1113ర్యాంక్‌లు సాధించారు. వీరిని పాఠశాల కరస్పా ండెంట్ వెంకట సిద్దార్థ, డైరెక్టర్ ప్రియాంక, ప్రధానోపా ధ్యాయులు సతీష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు నియామకం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 24 వార్డులలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుల నియామకం జరిగింది. 14వ వార్డు కౌన్సిలర్ భోగం సుగుణ అధ్యక్షతన 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పంజాల అనిల్, ఉపాధ్యక్షులుగా దొడ్డే శ్రీకాంత్, 24 వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా పరిమళ మాణిక్యం, ఉపాధ్యక్షులుగా వరంగంటి సదానందం ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిడ్డి రాము, భోగం వెంకటేష్, దొడ్డే సదానందం, గజ్జెల క్రాంతి, జక్కే శ్రీను, జక్కే ప్రేమ్, జక్కే సమ్మయ్య, కొలుగూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ అన్‌లైన్ ద్వారా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కళాశాల విద్యా కమీషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు పట్టణంలోని



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో మెట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి.ఎ., బి.కాం కోర్సులలో విద్యార్థులు చేరాలంటూ కళాశాల అసిస్టెంట్ ఫ్రొ. ఆడ్మిషన్‌ల కోరకు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు జూన్ 10 వరకు అన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, ఈబిసి వికలాంగులు తదితర సామాజిక వర్గాకలు చెందిన మొత్తం విద్యార్తులకు ఉపకార వేతనాలు మంజూరవుతాయని తెలిపారు. విద్యార్థులపై కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారాని, అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, అందుకోసంతాము విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. అలాగే మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో మరి కొందరు అసిస్టెంట్ ప్రొ.లు దోస్త్ ద్వారా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మనోజ్‌కుమార్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలి

**-బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారు**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని జిల్లెళ్లలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆసరి బాల్‌రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ తీసి కాంగ్రెస్ పార్టీ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. అంతకు ముందు అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చీటి ఉమేష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రానికి ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి అయిన కేటీఆర్ సిరిసిల్లకు ఒక్క ఐటీ హబ్, పరిశ్రమలు తీసుకురాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్థికంగా ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని మండిపడ్డారు. ప్రజల ఆలోచన మేరకే పల్లెపల్లెనా కాంగ్రెస్ జెండా పండుగ అని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి వేసారిగ్రు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌ను ప్రజలందరూ ఆదరించాలన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో దేశం మొత్తంలో మార్పు మొదలయ్యింది అని ఆనందం వ్యక్తం చేశారు. మోరులు కట్టుడు, రోడ్లు వేసుడు అభివృద్ధి కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరిగితే అభివృద్ధి అని తెలిపారు. ఇప్పటికీ 9వ ప్యాకేజీ పూర్తికాకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో నిర్మించిన డబ్బుల బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పటికీ ఇవ్వకపోడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులతో కుమ్మ క్కయి డబుల్ బెడ్ ఇల్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. నరపజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ, మండల నాయకులను ఉమేష్‌రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసరి బాల్‌రాజ్, ఒరుగంటి తిరుపతి, జిల్లా యూత్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్, నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ఏటి యాదవ్, ఎడమల భూపాల్‌రెడ్డి, కటకము రాజశేఖర్, కొత్త రవిగౌడ్, ఎగుర్ల ప్రశాంత్, పడాల బాల్‌రాజు, జిల్లా కార్యదర్శి, పబ్బతి కృష్ణారెడ్డి, పున్నం తిరుపతిగౌడ్, చిట్టి నరసింలు, అభిబ్, సోనిల రాజు, మనోజ్ కుమార్‌గౌడ్, ఎండి సర్దార్, ఉడుత నరేందర్, ఆసంపెల్లి కిషన్‌రెడ్డి, ఎరుకల నరేందర్, బోయిన చందు, వేల్పుల ప్రశాంత్, సొల్ల సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో నివాళి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారిణి, ప్రముఖ గాయని బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా బిఎస్పీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది రౌడీల చేత, గుండాల చేత, రాజకీయ నాయకుల హస్తంతో బెల్లి లలితను 17 ముక్కలుగా తన శరీరాన్ని నరికి వేసి భువనగిరి బావుల్లో పడేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణను సాధించుకోవాలని 1990లో ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో ఆధిపత్య భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కాలుకు గజ్జ కట్టి తన గలాన్ని విప్పుతూ, పెత్తందారులకు, దొరలకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారని, లలిత వర్ధంతి సందర్భంగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భువనగిరి పట్టణాన్ని లలిత భువనగిరి అని పెడుతామని వాగ్దానం చేసినట్లు, అదేవిధంగా లలిత జన్మదినంను రాష్ట్ర పండుగగా ఆమోదిస్తామని తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నల్లగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతుర్ అనిల్, కోశాధికారి ఎండి.రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, ఓదెల అధ్యక్షులు పల్లె ప్రశాంత్ తదితరులున్నారు.

## ఓదెలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎల్. కమల కుమారి మాట్లాడుతూ.... ఆయుర్వేదం అంటేనే ఆయుష్ ను పెంచే మందులని వారు పేర్కొన్నారు. ఈ మందులు బలానికి, కీళ్ళ నొప్పులకు, దగ్గు, జలుబు, అర్షమొలలు మొదలగు వ్యాధులకు ఆయుర్వేద మందులు ఉచితంగా ఇస్తామని మనం తినే ఆహార అలవాట్లకు కొన్ని తగ్గించుకోవాలని మన ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని మనం తినాలని వారన్నారు. అనంతరం సంబంధిత వ్యాధీ గ్రస్థులకు చెక్ అప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆయుర్వేద డాక్టర్ బి. స్వాతి, ఫార్మసిస్ట్ రాచర్ల లక్ష్మణ్, డి. సుధాకర్, గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సమస్యలను పరిష్కరించాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల కమిటి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ.... చెక్ డ్యాంలను నిర్మించి రైతులకు సాగు నీరు అందించాలని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణమాఫీ, నకిలి విత్తనాలను అరికట్టడం లాంటి అనేక తీర్మాణాలను చేయడం జరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా నేత బత్తిని నరేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఎనగంటి శ్రీనివాస్, కొలిపాక తిరుమల్, బిజెపి నేత ఉడుత కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం శుక్రవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు అలె భాస్కర్,బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెల్లి వేణు, నంద్యాడపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహజన్ సంప్కర్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబొయిన గోపి**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపి మహజన్ సంప్కర్ అభియాన్ కార్యక్రమాన్ని శక్తి భూత్ కమిటిలు విజయవంతం చేయాలని జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి గోపి అన్నారు.శుక్రవారం జిల్లా శక్తి భూత్ కమటి,కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బిజేపి తొమ్మిది సంవత్సరాల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లందుకు మే 30నుండి జూన్ 30వరకు మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, బర్కం లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభాకర్ మృతి చెందడం బాధాకరం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు...**

**- ప్రభాకర్ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేత**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని జిల్లెళ్లలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన కారోబార్ మల్లమారి ప్రభాకర్ కుటుంబాన్ని చీటి ఉమేష్‌రావు పరామర్శించి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ మృతి బాధాకరమని, చిన్న వయస్సులో గుండెపోటుతో మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. నిరుపేద అయిన ప్రభాకర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చిగురుమామిడి మండలానికి 12లక్షలతో.. 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు పంపిణీ





- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఫ్యాక్స్ చైర్మెన్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో ప్రతి సీజన్‌లో వేలాది క్వింటాళ్ళ వరి ధాన్య సేకరణలో సింగిల్‌విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోల్లు జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే ఇట్టి కేంద్రాల్లోకి రైతులు ధాన్యం తెచ్చిన తర్వాత అకాల వర్షాల కారణంగా పడే ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. రైతుల కష్టాలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చిగురుమామిడి మండలానికి సుమారు 12లక్షల రూపాయల విలువ గల 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు శుక్రవారం రోజున పంపిణీ చేసినట్లు ఇందులో ప్యాడీ క్లీనర్లు సింగిల్ విండోకు 12, ఐకేపీకి 03, డీసీఎంఎస్‌కు 05 చొప్పున కెటాయించినట్లు సింగిల్‌విండో చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు చైర్మెన్ రమణారెడ్డి, ఐకేపీ అధికారులు, డీసీఎంఎస్ అధికారులు, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిత, వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా

## ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో విసిగిన ప్రజలు
- మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బిజెపిపై పెరిగిన ఆసక్తి
- బిజెపి మెట్‌పల్లి పట్టణ ఇంచార్జి శీలం వేణు



**మెట్‌పల్లి-ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీల వైఫల్యాలతో ప్రజలు విసిగిపోయారాని ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బిజెపిపై ప్రజలకు ఆసక్తి పెరిగిందని మెట్‌పల్లి పట్టణ బిజెపి ఇంచార్జి శీలం వేణు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెప పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శీలం వేణు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు దిశగాపని చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకోపోవాలని, అలాగే బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని దిశ నిర్దేశం చేశారు. అలాగే ఈనెల 30 నుండి జూన్ 30వరకు జన సంపర్క్అభియన్ కొనసాగుతుందని ఇట్టి అభియాన్ కింద అన్ని శక్తి కేంద్రాలలో పోలీంగ్ బూత్‌లలో అనేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రైతులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఇంకా హామీలుగానే ఉన్నాయని షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత మాట మార్చిన ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇలా ప్రతిది బిఆర్ఎస్ పార్టీ రైతులను, ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్నారాని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంటుక సదాశివ్, కౌన్సిలర్‌లు చెట్లపల్లి మీనా, మిట్టపల్లి సాయి, గం పశ్రీనివాస్, బొడ్ల నరేష్, లోలపు అనిల్, మద్దెల లావణ్య, బొడ్ల నాగేష్, రాజయ్య, వరలక్ష్మి, సునంద, జుంగుల అనిల్, కలికోట శ్రీకాంత్, రాజరెడ్డి, సుంకె ఆశోక్, తోకల సత్యనారాయణ, సాయిప్రసాద్, కదస్తూ శ్రీనివాస్, జెట్టి రూపేష్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం నిరుపేద కుటుంబం ఎదురు చూపులు

- తండ్రికి అనారోగ్యం, తల్లికి మూర్చ వ్యాధి, అంగవైకల్యంతో కొడుకు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇంటిలో నివసిస్తున్న లోకం రాజయ్య అనారోగ్య పరిస్థితిలో ఆసుపత్రికి వెలుదామంటే చేతిలో చిల్లిగవ్వ లేక ఆపన్న హస్తం కోసం కుటుంబ సభ్యులంతా ఎదురు చూస్తున్నారు. లోకం రాజయ్య దినసరి కూలీ చేసుకొని బతికే వాడు. అతనికి భార్య మల్లవ్వ, కుమారుడు వెంకటేష్ కలరు. లోకం రాజయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యానికి గురై ఆసుపత్రుల చుట్టూ తిరిగి అప్పులు చేసి సుమారు లక్ష రూపాయలకు పైగా ఖర్చు పెట్టారు. అయినా పూర్తి సాంత్వన కలుగకపోగా పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. పెద్దాసుపత్రికి వెలుదామంటే చేతిలో చిల్లిగవ్వ లేక చేసేదేమీ లేక ఏ దిక్కు నుంచి ఎవరు వచ్చి ఆదుకుంటారోనని నలుదిక్కులు చూస్తూ కనపడ్డ వారినల్లా మా పరిస్థితిని కెటిఆర్ దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని వేడుకుంటున్నారు. ఈ దౌర్భాగ్య పరిస్థితి చాలదన్నట్లు రాజయ్య భార్య మల్లవ్వ మూర్చ వ్యాధితో ఇబ్బంది పడుతుండగా, చేతికందిన కొడుకు అంగవైకల్యంతో బాధ పడుతుండటంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం వేయి కళ్లతో ఎదురు చూపులు చూస్తుంది. దయార్థ హృదయులు, మానవత్వంతో స్పందించి తమకు ఆసుపత్రి ఖర్చులకు సహాయం చేయాలని మల్లవ్వ రెండు చేతులు జోడించి వేడుకొంటుంది. లోకం మల్లవ్వ యూనియన్ బ్యాంక్ ఖాతా నెంబర్ (084410100039027) ముస్తాబాద్ బ్రాంచ్. ఫోన్ పే లేదా గూగుల్ పే చేసే వారు 8367665116 సెల్ నెంబర్‌కు సహాయం చేయాలని వేడుకున్నారు. స్థానికుడు చింతోజు బాలయ్య మాట్లాడుతూ వీరి పరిస్థితి దినదిన గండంగా ఉందని, వారి వేదనను చూడలేకుండా ఉన్నామని, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం వారికి పెద్ద ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించే ఏర్పాటు చేయాలని కోరారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు



**వీణవంక, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల కమిటి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ.... చెక్ డ్యాంలను నిర్మించి రైతులకు సాగు నీరు అందించాలని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణమాఫీ, నకిలి విత్తనాలను అరికట్టడం లాంటి అనేక తీర్మాణాలను చేయడం జరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా నేత బత్తిని నరేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఎనగంటి శ్రీనివాస్, కొలిపాక తిరుమల్, బిజెపి నేత ఉడుత కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జెమ్‌లో అలరించిన ఇంద్రజాలికుల ప్రదర్శన



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికల కోసం ఈ నెల 17 నుంచి ఎన్టీపీసీ పిటిఎస్‌లో నిర్వహిస్తున్న బాలిక సాధికారత మిషన్ జెమ్‌లో భాగంగా శుక్రవారం కాకతీయ ఆడిటోరియంలో పిల్లల మానసికోల్లాసం కోసం ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానిక పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ రాజా, మేజిక్ హాటి, జీవన్ తమ ప్రదర్శనలత అలరించారు. కార్యక్రమంలో హెచ్ఆర్, సిఎస్ఆర్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

### గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి :

## సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని సంగెంరోడ్ ప్రాంతంలోని సర్వేనెంబర్ 923లో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాట కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్మెంట్ భూమిలో ఇండ్లు లేని, భూమి లేని నిరుపేద మహిళలు గత నెల రోజుల నుండి ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుంటే, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఒక వైపు పోరాటం చేస్తున్న మహిళలను బెదిరించారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చాలా ప్రాంతాల్లో భూపోరాటాలను కొనసాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం హామీల మేరకు పోరాటం చేస్తున్న మహిళలకు ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతినాయక్, ఇందూరి సులోచన, గుమ్మడి రమేష్, రజియా సుల్తాన్, పోచన్న, శంకర్, నాగరాజు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రాజీ అధికారుల కౌన్సిలింగ్

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల ఆర్డీఓ ఆదేశాల మేరకు పట్టణంలో రాజీ అధికారులు తల్లిదండ్రులను పోశించని కొడుకులు, కోడళ్లకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వయో వృద్దుల సంరక్షణ చట్టం రాజీ అధికారులు పబ్బ శివానందం, గంటేడి రాజమోహన్, నల్ల లక్ష్మీనారాయణలు మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన జుంబర్తి లక్ష్మీ ఆమె పెద్దకుమారుడు పోషించడం లేదని, పెద్ద కొడలు, చిన్నకొడులు వేధింపులకు గురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు రాజీ అధికారులు కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్ధులు రాలిన తల్లిని పోషించక వేధింపులకు పాల్పడితే 6మాసాల వరకు ట్రిబ్యునల్ చైర్మెన్ ఆర్డీఓ కొడుకు, కోడళ్లకు జైలు శిక్షణ విధించే వీలు చట్టంలో ఉందని కౌన్సిలింగ్ చేయడంలో వారు తల్లిని పోషిస్తామని ఒప్పుకొని సమ్మతి పత్రం రాసిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు దేశం మొత్తం మహజన సంపర్కం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రతీ బూత్ స్థాయిలో మహసంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నరేంద్ర మోదీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. రరరప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 26వ తేదీ నాటికి మోదీ పాలన నవ వసంతోత్సవ తొమ్మిదేళ్ల విజయవంతంగా పూర్తి చేసుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. మహజన సంపర్క్ అభియాన్ పేరిట పనెద్ద ఎత్తున ప్రజలను చేరుకునే కార్యక్రమాలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా ఈ అభియాన్ మే 30 నుంచి జూన్ 30 వరకు నెల రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ అభియాన్ కింద అన్ని మ ండలాలు, ప్రతి శక్తి కేంద్రాలు, ప్రతి బూత్‌లో, అన్ని లోక్ సభ నియోజక వర్గాల పరిధిలో వివిధ కార్యక్రమాలు, ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత అభియాన్ కమిటీ, బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందని అన్నారు. ప్రధాని మోదీ సమర్థ, దూరదృష్టి గల నాయకత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సమాజంలోని వెనుకబడిన, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస్తోందని, ప్రపంచ వేదికపై భారత దేశం తనదైన ముద్ర వేస్తోందని కొనియాడారు. మన సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, మౌలిక సదుపాయల అభివృద్ధి, నవ భారత నిర్మాణం వంటి వాటికి మనం సాక్షులుగా ఉన్నామని, మోదీ ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం, లబ్ధిదారులతో సంప్రదింపులు, సమాజంలోని వివిధ వర్గాలతోసంప్రదింపులు, సీనియర్‌కార్యకర్తలతో సంభాషణ, ఇతర బూత్ స్థాయి కార్యక్రమాలు వంటివి ఈ అభియాన్‌లో భాగంగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి బిజెపి ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్, విష్ణు వర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ చందుపట్ల సునీల్ రెడ్డి, ఆరుముళ్ల పోశం, గొట్టె ముక్కల సురేష్ రెడ్డి, దాడి సంతోష్, కాశిపేట శివాజీ, తంగెడ రాజేశ్వర్ రావు, అమరగాని ప్రదీప్, పొల్సాని సంపత్ రావు, సోమారపు లావణ్య, పిడుగు క్రిష్ణ, రమేష , గుండబోయిన లక్ష్మణ్, బెజెంకి దిలీప్, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజాం మహంత, ఉప్పు కిరణ్, మధు, అన్వేష్, ముంజ రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

# పాలిసెట్ ఫలితాలలో పారమిత విద్యార్థికి

# రాష్ట్రస్థాయి 5వ ర్యాంక్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన పాలిసెట్ ఫలితాలలో 98,273 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన విలాసాగరం ప్రీతి రాష్ట్ర స్థాయి 5వస్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, విలాసాగరం ప్రీతిక పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారమిత విద్యార్థులు పాలిసెట్, ఎంసెట్, ఐఐటీ, జెఇఇ లాంటి ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించడం హర్షదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత ప్రసాద్, అనూకర్‌రావు, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నిండు వేసవిలో సైతం చెరువులో జలకళ - త్వరలోనే మాస్టర్ ప్లాన్ రద్దు జీవో
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ఎంపి దామోదర్‌రావు మంజూరు చేసిన నిధులు రూ.5 లక్షలతో డ్రైనేజి నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.గ్రామానికి చెందిన కుకునూరు భూమయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కవిత సహకారంతో నియోజకవర్గంలో ప్రతి చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయడం జరిగింది.నేడు జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రామానికి రూ.30 కోట్ల వరకు నిధులు రావడం జరిగింది.బీడిలు చేసే ఆడబిడ్డలకు ఇప్పటి వరకు 1 లక్ష 60 వేల వరకు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

**రైతు పక్షపాతి ప్రభుత్వ కెసిఆర్ ప్రభుత్వం...:** గ్రామానికి రైతుబంధు పథకం ద్వారా రూ.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని,రూ.9 కోట్ల వరకు ఆసరా పింఛన్ల ద్వారా నిధులు వచ్చాయని అన్నారు.దేశంలో ఎక్కడా ఇంతపెద్ద మొత్తంలో పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు.గ్రామంలో గతంలో కరెంటు స్తంబాలు 450 ఉంటే నూతనంగా 190 స్తంబాలు వేశామని,14 ట్రాన్స్ ఫార్మర్లు వేశామని అన్నారు.600 కరెంట్ మోటార్లు ఉంటే ఉచిత కరెంటు ఇస్తున్నామని అన్నారు.జగిత్యాల పట్టణంలో 14 వార్డులలో 120 సర్వే నంబర్లను జోన్ల మార్పిడి చేయడం జరిగిందని అన్నారు.మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తామని మంత్రితో కూడా మాట్లాడడం జరిగిందని,ఒక వారంలో రద్దు జీవో తీసుకొస్తామని అన్నారు.



**జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ....** ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ సంస్కృతి సాంప్రదాయాలు విస్తరించిన ఘనత జాగృతి అధ్యక్షురాలు కవితదేనన్నారు.రైతులకు,మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల్లో పూడిక తీత తీయడం,కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల చెరువుల్లో జలకళ, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు.మాస్టర్ ప్లాన్ రద్దు కోసం సంజయ్ కృషి చేస్తున్నారని ప్రజలకు రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీందర్‌రెడ్డి, సర్పంచ్ సరోజన మల్లారెడ్డి,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మహేష్,మాజీ సర్పంచ్ నరేష్,మాజీ ఎంపిటిసిలు రాజనర్సయ్య, కుడుకల లక్ష్మన్,గ్రామ శాఖ అధ్యక్షులు గంగారెడ్డి, సర్పంచులు చెరుకు జాన్, ప్రకాష్, గంగాధర్, నాయకులు ఎల్లరాజన్న, గంగారాం, ఆనంద్‌రావు, మల్లేషంగౌడ్, తిరుపతి, గోపి, తిరుపతిగౌడ్, ఎంపిడివో రాజేశ్వరి,ఎఈ రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చేతగాని టిబిజికెఎస్‌తో ఒరిగిందేమీ లేదు

- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు చేతగాని టిబిజికెఎస్‌తో ఒరిగిందేమీ లేదని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన ఫిట్ కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 3లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు వేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడి మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడటంలో జాతీయ కార్మిక సంఘం ఐఎన్‌టియుసి చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. ముఖ్యంగా ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించడం వల్ల దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా బొగ్గు సంస్థల్లో 19శాతం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ లభించిందని అన్నారు. అంతేగాకుండా రిటైర్డు ఉద్యోగుల పెన్షన్, కాంట్రాక్టు కార్మికుల హైపవర్ కమిటీ వేతనాల గురించి మాట్లాడగా, స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఐఎన్‌టియుసి చొరవతోనే అండర్ గ్రౌండ్ అలవెన్స్ 9 నుంచి 11.25కి పెరిగిందని, కార్మికులకు అందే అండర్ గ్రౌండ్ అలవెన్స్, ఎల్‌టిసి తదితర అనేక అలవెన్సులపై 25శాతం పెంపుదల సాధ్యమైందని, మరీ ముఖ్యంగా కార్మికులకు 5 రోజుల పితృత్వ సెలవులు లభించాయని తెలిపారు. అనంతరం 30 మంది ఐఎన్‌టియుసిలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు ధర్మపురి, వికాస్ కుమార్, కృష్ణ, సాగర్, నాగరాజు, శ్రీనివాస్, జగన్మోహన్, మహేష్‌బాబు, జి.శ్రీనివాస్, తాళ్ల సంపత్, రాజేశం, అన్వేష్, శ్రీనివాస్ రెడ్డి, సహీం, భాస్కర్ రెడ్డి, పొన్నం సంపత్, స్వప్న, ఆంజనేయులు, పృథ్వీరాజ్, ఒదెలు, శ్రీకాంత్ తదితరులున్నారు.

# గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలి

- జూన్ 3 నుండి 8 వరకు యాత్ర
- గోదావరి మహా హారతి రాష్ట్ర కన్వీనర్ లింగంపల్లి వీర గోపాల్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుంచి 8వ తేది వరకు నిర్వహించనున్న గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలని గోదావరి మహా హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కన్వీనర్ లింగంపల్లి వీరగోపాల్ కోరారు.గోదావరి మహా హారతి యాత్ర వివరాలతో కూడిన పోస్టర్లను శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీరగోపాల్ మాట్లాడుతూ గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి ప్రారంభమై జూన్ 8 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకుంటుందని తెలిపారు.బిజెపి జాతీయ నాయకులు గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ పి.మురళీధర్‌రావు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.జల వనరుల పరిరక్షణ దిశలో ప్రజలను సమాయత్తం చేయడంతో పాటు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు.మన రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు.6 రోజుల పాటు సుమారు 800 కిలోమీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాల్లోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు.జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమవారం ఇబ్రహీంపట్నం మండల కొండాపూర్‌లో ప్రవేశించి ధర్మపురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని,అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందని అన్నారు.జూన్ 5న సాయంత్రం ధర్మపురిలోని గోదావరి నదీమ తల్లికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్,రాష్ట్ర రూట్ ఇంచార్జీ క్యాతం వెంకటరమణ,జిల్లా సభ్యులు సంగి నరసయ్య,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

-- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పిడి ఆక్ట్ కేసులు నమోదు చేస్తాం

- ఏసిపి కోట్ల వెంకట రెడ్డి, సిఐ బర్పాటి రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై పిడి ఆక్ట్ కేసులు నమోదు చేస్తామని హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట రెడ్డి, జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ హెచ్చరించారు. గుడుంబాను తయారు చేస్తుండగా ఒక వ్యక్తిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట రెడ్డి తెలిపారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి వెంకట్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన దుస్స కొమురయ్య (52) అనే వ్యక్తి వావిలాల గ్రామ శివారులోని మానేరు వాగు సమీపాన గల చెరువులో గుడుంబా తయారు చేస్తుండగా జమ్మికుంట పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఐదు లీటర్ల గుడుంబా 40 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారు చేసే సామాగ్రిని స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక



గుడుంబా తయారీకి పాల్పడిన వ్యక్తులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ సిఐ బర్పాటి రమేష్, హెడ్ కానిస్టేబుల్ మధు మల్లయ్య, కానిస్టేబుల్ సురేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచనపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో ఐడిసిఎఫ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అతిసారం వల్ల సంభవించే మరణాల నివారణ నియంత్రణ కోసం తీవ్ర స్థాయిలో అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా అతిసారం నిర్వహణ కోసం అవగాహన కల్పించడం ఓఆర్ఎస్, జింక్ మూలాల ఏర్పాటు చేయడం, ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న ఇళ్లలో ఆశ ద్వారా ఓఆర్ఎస్ ని ముందస్తుగా ఉంచడం పరిశుభ్రత పారిశుద్ధ్యం మీద అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఐదేళ్ళ లోపు పిల్లలందరూ వారి తల్లులు, సంరక్షకులు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు అతిసారంతో బాధపడుతున్న అతిసారం ప్రారంభమైన వెంటనే పిల్లలకు ఓఆర్ఎస్ అదనపు ద్రవాలను ఇవ్వండని, విరేచనాలు ఆగే వరకు కొనసాగించాలన్నారు. డయేరియాతో బాధపడుతున్న బాధపడుతున్న పిల్లలకు 14 రోజుల పాటు జింక్ ఇవ్వడం, విరేచనాలు ఆగిపోయినా పిల్లలతో డయేరియా సమయంలో ఓఆర్ఎస్ జింక్‌ను ఉపయోగించడం అనేది సురక్షితమైన చికిత్స అని ఇది బిడ్డ అతిసారం నుండి త్వరగా కోలుకునేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, మాచనపల్లి సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతి రెడ్డి, ఎంపిటిసి పి. రాజేశ్వర్ రావు, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీకాంత్, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, స్వరూప, అరుణ, ఆరోగ్య శాఖ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టిసారించాలి

- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై కార్యకర్తలు ప్రత్యేక దృష్టిసారించాలని డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే నిరంతరం ప్రజల్లో ఉంటూ నరపజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఆది శ్రీనివాస్‌ను రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 100 మంది కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం "బలగం" అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని రానున్న రోజుల్లో ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతులకు రెండు



లక్షల రుణమాఫీ, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా, మొదటి ఏడాదిలోని రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ , నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రతినెలా 4 వేల రూపాయల నిరుద్యోగ భృతి చెల్లింపులాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి గంగమల్లయ్య, ఉపాధ్యక్షులు మనోహర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోస రవీందర్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాధర్, గండి నారాయణ, ఎర్ర గంగనర్సయ్య, మల్లేష్ యాదవ్, సంతోష్‌రెడ్డి, అభిలాష్, మనోజ్, రాజిరెడ్డి, చలపతి, వంశీ, మోహన్‌దాస్, శ్రీనివాస్, దాస్, రాజన్, గణేష్, యాదయ్య, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఆయిల్ ఫామ్‌పై దృష్టిసారించి అధిక దిగుబడులు పొందాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆయిల్ ఫామ్‌తోనే సాధ్యమన్నారు. ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి శేఖర్ ఆయిల్ ఫామ్ సబ్సిడీని రైతులకు వివరించారు. ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, బీసీలకు 90 శాతం ఓసీలకు 80 శాతం సబ్సిడీ యూనిట్లను అందజేస్తామన్నారు. ఎకరానికి 50 మొక్కలు అవసరం ఉంటాయని సబ్సిడీ పోను రైతులు వెయ్యి రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి ప్రణీత కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పాలిసెట్ ఫలితాలలో మూడపల్లి విద్యార్థిని ప్రతిభ

చందుర్తి, ప్రభాతవార్త : పాలిసెట్ ఫలితాలలో చందుర్తి మండలం మూడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సోమినేని వైష్ణవి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఎంబైపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 114 ర్యాంకును, ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 320 ర్యాంకును సాధించింది. మెరుగైన ర్యాంకును సాధించిన వైష్ణవిని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, సర్పంచ్ అంజిబాబు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

చందుర్తి, ప్రభాతవార్త : మల్యారం 132 కెవి/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల 33 కెవి లైన్‌లో గల పాడైపోయిన విద్యుత్ పోల్స్ సరిచేసే పనిలో భాగంగా చందుర్తి మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ రాకేష్‌రెడ్డి తెలిపారు. సెస్ వినియోగదారులు ఇట్టి అంశాన్ని గమనించాలన్నారు.

## కెడిసిసి బ్యాంకు పనులను పరిశీలించిన టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మండల పరిషత్ సముదాయంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కెడిసిసి బ్యాంకు పనులను టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వారివెంట వైస్ చైర్మన్ లక్ష్మీకాంతరావు ఉన్నారు.



# అంటరానితనం రూపు మాపాల్సిన భాధ్యత ఎమ్మెల్యే పైన ఉంది

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



అంటరానితనాన్ని రూపు మాపాల్సిన భాధ్యత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపైన ఉందని మంథని పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు బ్రాహ్మణులు ఎందుకు రారని చిత్తశుద్ధి ఉంటే దళితుల ఇండ్లళ్లకు బ్రాహ్మణ పురోహితులు రావాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక రకాలుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మంథని పట్టణంలోని దళిత కాలనీలో ఏ శుభకార య్యం జరిగిననా బ్రాహ్మణ పురోహితులు రాని దుస్తితి ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలోదళిత కాలనీలపైన చిన్నచూపు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు ఇప్పటికైన ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. బ్రాహ్మనేతరులు ఉన్న టిటిడి దేవస్థానం చైర్మన్ హయాంలో దళిత గోవిందం పేరుతో దళిత వాడల్లోకి వెంకటేశ్వరస్వామిని తీసుకెళ్లారని ఆయన గుర్తు చేశారు. దళిత వాడల్లో బ్రాహ్మణ పురోహితులను పంపించాల్సి భాద్యత ఎమ్మెల్యేకు లేదా అని ఆయన అన్నారు. బ్రాహ్మణీయ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూంటే వారికి అర్థం కావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ వైస్ ఎంపిపి వేల్పుల గట్టయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బిఆర్ఎస్‌నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**- జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు దేశం మొత్తం మహాజన సంపర్కం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రతీ బూత్ స్థాయిలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. రరరప్రధాని నరేంద్ర మోడీ నాయ కత వ్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 26వ తేదీ నాటికి మోడీ పాలన నవ వసంతోత్స వ తొమ్మిదేళ్ల విజయవంతంగా పూర్తి చేసుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ పేరిట పనెద్ద ఎత్తున ప్రజలను చేరుకునే కార్యక్రమాలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా ఈ అభియాన్ మే 30 నుంచి జూన్ 30 వరకు నెల రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ అభియాన్ కింద అన్ని మ ండలాలు, ప్రతి శక్తి కేంద్రాలు, ప్రతి బూత్‌లో, అన్ని లోక్ సభ నియోజక వర్గాల పరిధిలో వివిధ కార్యక్రమాలు, ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత అభియాన్ కమిటీ, బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందని అన్నారు. ప్రధాని మోడీ సమర్థ, దూరదృష్టి గల నాయకత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సమాజంలోని వెనుకబడిన, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస్తోందని, ప్రపంచ వేదికపై భారత దేశం తనదైన ముద్ర వేస్తోందని కొనియాడారు. మన సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, మౌలిక సదుపాయల అభివృద్ధి, నవ భారత నిర్మాణం వంటి వాటికి మనం సాక్షులుగా ఉన్నామని, మోడీ ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం, లబ్ధిదారులతో సంప్రదింపులు, సమాజంలోని వివిధ వర్గాలతోసంప్రదింపులు, సీనియర్‌కార్యకర్తలతో సంభాషణ, ఇతర బూత్ స్థాయి కార్యక్రమాలు వంటివి ఈ అభియాన్‌లో భాగంగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి బిజెపి ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్, విష్ణు వర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ చందుపట్ల సునీల్ రెడ్డి, ఆరుముళ్ల పోశం, గొట్టె ముక్కల సురేష్ రెడ్డి, దాడి సంతోష్, కాశిపేట శివాజీ, తంగెడ రాజేశ్వర్ రావు, అమరగాని ప్రదీప్, పొల్సాని సంపత్ రావు, సోమారపు లావణ్య, పిడుగు క్రిష్ణ, రమేష , గుండబోయిన లక్ష్మణ్, బెంజెంకి దిలీప్, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజాం మహంత, ఉప్పు కిరణ్, మధు, అన్వేష్, ముంజ రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

# హజ్ యాత్రికులకు వాక్సినేషన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్ళ్ర యాత్రికులు వ్యాక్సిన్ కోసం హైదరాబాద్‌కు వెళ్లకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో క్యుఎంఎంవి వ్యాక్సిన్, ఎస్ఐవి, ఓపివిలు 47 మందికి వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మెనేజర్ పి.రవీందర్, ఎన్‌సిడి నోడల్ సూపర్ వైజర్ టి.రాజేశం, జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ సూపరింటెండెంట్ వి.జమున, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఉన్నారు.

# అన్నదాన సత్రం భవన భూమి పూజ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున దేవస్థానం పరిధిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న నిత్యన్నదాన సత్రం భూమి పూజ కార్యక్రమానికి తరలి రావాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు అమిరిశెట్టి రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఊనుకొండ శ్రీధర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాశీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామీజీ చేతుల మీదుగా ఈ నెల 31న భూమి పూజ చేపట్టన్నుట్లు తెలిపారు. భూమి



పూజా కార్యక్రమానికి తరలి వచ్చే వారి కోసం పెద్దపల్లిలో బస్సు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా భవన నిర్మాణానికి 10గుంటల స్థలాన్ని దానం చేసిన ఉప్పు రవీందర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి ఆకుల స్వామి వివేక్ పటేల్, నిమ్మతి మహేందర్, బండారి చంద్రహాస్ తదితరులున్నారు.




## జడ్పీ చైర్మన్ దళితులకు క్షమాపణ చెప్పాలి

మంథని - ప్రభాతవార్త

దళితులను కించపరిచే విధంగా జడ్పీ చైర్మన్ పుట్ట మదు అంబేడ్కర్ నగర్‌లో సమావేశంలో మాదిగలు అంటు పదేపదే సంభోదిస్తూ మాట్లాడి దళితుల మనోబావాలను దెబ్బతీసిన జడ్పీ చైర్మన్ దళితులు క్షమాపణలు చెప్పాలని దళిత న్యాయవాది ఆర్ల నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జడ్పీచైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి షెడ్యూల్ కాస్టు అనే పదాన్ని ఉపయోగించకుండా పదేపదే మాదిగలు అంటు సంబోధించటం ఏమిటన్నారు. వెంటనే జడ్పీ చైర్మన్ దళితులకు క్షమాపణలు చెప్పని పక్షంలో దళితులు జడ్పీ చైర్మన్ ఇంటిని ముట్టడిస్తారని ఆయన పేర్కొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

మంథని రూరల్ - ప్రభాతవార్త



రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటు వారికి అన్నివిధాలుగా భరోసా కల్పింస్తుందని కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాల్‌పూర్, కన్నాల తదితర గ్రామాల్లో ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్‌ప్రభుత్వం హయాంలో రైతు రాజుగా ఉంటాడని ఆయన అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామన్నారు. రైతులకు సాగునీటి కోసం ఎదురైయ్యే సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కార్యచరణ చేపట్టారని ఆయన అన్నారు. రైతులందరు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ట్రాక్టర్‌తో వరిపంజాలను కట్టి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అయిలి ప్రసాద్, భండారి ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకల్లో కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాల నిర్వహణపై సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ శుక్రవారం సేవా సమితి సభ్యులచే సేవా భవన్‌లో సమీక్ష నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టు స్టాల్స్, ఆటల పోటీలు, రంగవళ్లుల పోటీలు, తెలంగాణ రన్ తదితర కార్యక్రమాలను నిర్వహించాలని, వీటి విజయవంతం కోసం సభ్యులు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, లేడీస్ క్లబ్ సెక్రటరీ బీనాసింగ్, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ నగునూరి రవి కుమార్, సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## కంటి వెలుగుకు హాజరు కానీ వారిని గుర్తించి ఇంటి వద్దనే కంటి పరీక్షలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పూర్తిస్థాయిలో ముందుకువెళ్తూ దిగ్విజయంగా పూర్తి చేసుకునే దశలో ఉన్నది. ఈ నేపథ్యంలో ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరంలో కంటి వెలుగు శిబిరానికి రాలేని వారిని గుర్తించి వారి ఇంటి వద్దనే కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించి వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు డాక్టర్ చక్రధర్, గ్రామ సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, శిబిరం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సేవలు ప్రభుత్వం వినియోగించుకోవాలి

### -కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలో ఈనెల 28వ తేదీన ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగే మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 40లక్షల మాజీ సైనికులు ఉన్నారని, మాజీ సైనికులు వారి సైనిక సేవలను పంచుకోవడం 1962యుద్ధ అనుభవం, భారతదేశం తరుపున సైనికుల సేవలు గుర్తుచేసుకునే ఉద్దేశంతో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైనికుల అనుభవం దేశ సేవకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో విద్యార్థులలో దేశభక్తి పెంపొందించడంలో మాజీ సైనికులు సిద్ధంగా ఉన్నట్లు, ప్రభుత్వం తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ జిల్లాలో సైనికులకు కమ్యునిటి సెంటర్, సైనిల్ వెల్ఫేర్ సెంటర్, ఎక్స్ సర్వీస్ మెన్ కార్పోరేషన్ ఏర్పాటు, డిఫెనన్స కాలనీకి స్థల కేటాయింపు, డొమిసైల్ సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో మాజీ సైనికులు సేవలు చేయడానికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆదివారం ఉదయం 10.30గంటలకుజరిగే ఈరాష్ట్ర స్థాయి సమ్మేళనానికి కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాసనసభ మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, జడ్పీచైర్మన్‌సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సైనిక బోర్డు డైరెక్టర్‌కల్నల్ రమేష్‌కుమార్, జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు చిర్ర రవీందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికుల అసోసియేషనన చిర్ర రవీందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి అరవిందచారి, రాష్ట్ర సైనిక్ బోర్డు మెంబర్ డి.కరుణాకర్‌రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, పల్లాజయపాల్‌రెడినడ, వనమాల సోమయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### -బీజేపీ ర్త్రాష కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్



**స్టేషన్‌ఘన్‌పూర్, మే26 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ఎండగట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షులు గట్టు కృష్ణగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయ రామారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉడుగుల రమేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చేయాల్సిన బీజేపీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో ప్రధానంగా చర్చించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమావేశానికి హాజరైన నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 30వ తేదీ నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తికానున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు, సాధించిన విజయాలపై ప్రజల్లోకి తీసుకొని వెళ్లే కార్యక్రమాలపై రానున్న 30రోజుల పాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగిందని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, మండల ప్రధాన కార్యదర్శి బాస్కుల ఆరోగ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి, మండల నాయకులు కుంభం సతీష్, చింతపండు నాగేందర్, యువమోర్చ జిల్లా అధికార ప్రతినిధి పుంద్ర నవీన్‌రెడ్డి, దళిత మోర్చ జిల్లా నాయకులు వెంకన్న, జిల్లాప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు కందిమల్ల కృష్ణమూర్తి, తాళ్లపల్లి కిషోర్‌గౌడ్, బూర్ల విష్ణుమూర్తి, బూత్ అధ్యక్షులు బల్లరాజు పాల్గొన్నారు.

## పల్లగుట్టలో విజయవంతంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూర్, మే26 ప్రభాతవార్త :** మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షులు భూక్య రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల క్లస్టర్ 2 ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సతీమణి టి.భారతి హాజరయ్యారు. ఆత్మీయ సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే రాజయ్య సీఎం కేసీఆర్ సందేశాన్ని ఆత్మీయ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలతో పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికి పార్టీ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని, పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, మండల ఎంపీపీ సరిత, పార్టీ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే26 ప్రభాతవార్త :** ఈనెల 29న స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని మీదికొండ క్లస్టర్ చాగల్లు గ్రామ పరిధిలోజరిగే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన మీదికొండ క్లస్టర్ కింద ఉన్నటువంటి పలు గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు క్లస్టర్‌పరిధిలోని రాఘవాపూర్, మీదికొండ, కొత్తపల్లి, తాటికొండ, జిట్టేగూడెం గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కావున ఆత్మీయ సమావేశంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, సర్పంచ్‌లు తాటికొండ సురేష్, చల్లా ఉమా సుదీర్‌రెడినడ, మాలోతు లలిత, హన్మంతు నాయక్, కందుల శ్రీలత శ్రీనివాస్, ఎంపీటీసీ గుర్రం రాజు, ఉపసర్పంచ్ మారపాక రాములు, బానోతు రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు నునావత్ జేపాల్, పొన్నం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాలను పరామర్శించిన -జడ్పీచైర్మన్ పుట్ట మధు



**రామగిరి-ప్రభాతవార్త** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని టిఎస్ఎస్ కళాకారుడు, మాజీ సర్పంచ్ కొంద్ర వెంకన్న గౌడ్, జర్నలిస్ట్ కొంద్ర సుకుమార్ గౌడ్ తల్లి కొంద్ర రాజమ్మ మృతి చెందగా, అధేవిధంగా అనారోగ్యంతో భాధపడుతూ జెట్టవేన మల్లేష్ ఇటీవల స్వర్గస్తులయ్యారు. పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధు శుక్రవారం వారి కుటుంభాలను పరామర్శించారు. వారి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. భాధిత కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు శంకేశి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు మాదరవేన కుమార్, బుర్ర శంకర్, మారగోని కుమారస్వామి, ఇల్లందుల సంజీవ్, సదానందం, లక్ష్మణ్, రామూర్తి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్ గంటా పద్మ రమణారెడ్డి



**రామగిరి-ప్రభాతవార్త** రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం సర్పంచ్ గంటా పద్మ వెంకట రమణారెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను పనులు ఎండవేడిమికి గురికాకుండా ఉధయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఉపాధి హామీ పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. కూలీలకు పని కల్పించే విధంగా ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు తీసినప్పుడే వారికి డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు.

## దుర్గామాత ఆలయానికి లక్షరూపాయల విరాళం



**చిల్పూర్, మే26 ప్రభాతవార్త :** కొండాపూర్ దుర్గామాత ఆలయానికి షోడషపల్లి గ్రామ వాస్తవ్యులు గడ్డిరవి ఒకలక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ లోడెం రజిత రవీందర్, ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మ ఎల్లయ్య, ఆలయ చైర్మన్ పసునూరి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ గందెబోయిన రాజయ్య, కార్యదర్శి గుళ్ల ప్రకాష్, జోడుముంతల బుచ్చిరాములు, కొండ తిరుపతి పులికాషి రాజయ్య, ఇట్టబోయిన రవి, పులినర్సయ్య, గాలి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు కారణమైన వ్యక్తుల అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తీపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి రెండవ భార్య జెట్టి లతతో ఉన్న కుటుంబ కలహాలతో శ్రీనివాసరెడ్డి పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి కేసులో సాక్షులను కుటుంబ సభ్యుల విచారణ అనంతరం తీపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మరణానికి కారణమైన కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన రెండవ భార్య జెట్టి లత, ఆమె తమ్ముడు జెట్టి కిషన్, గ్రామ సర్పంచ్ భర్త అయిన పిడుగు తిరుపతిరెడ్డిని శుక్రవారం అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో, కోర్టు పరిధిలో ఉన్న కేసులకు చట్ట విరుద్ధంగా పంచాయతీలు నిర్వహించి సెటిల్మెంట్లు చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీఎస్పీ నాగేంద్రచారి ఆదేశాల మేరకు ఇలాంటి సంఘటనలకు పాల్పడే వ్యక్తులపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసు నమోదైన 24 గంటల్లో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంలో కృషిచేసిన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ రవి, కర్ణాకర్, శ్రీనివాస్, కిషన్‌లను చందుర్తి ఎస్ఐ రమేష్ అభినందించారు.

# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి క్వింటాల్ బియ్యం అందజేత

- ప్రతి ఒక్కరు సేవ భావాన్ని అలవర్చుకోవాలి - నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
ప్రముఖ చిత్రకారుడు నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ - లత కూతుర్లు అంబాల అక్షిత, సహస్రల పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జాల రాజేశ్వరి శ్రీనివాస్ దంపతుల ఏకైక పుత్రిక లలిత వివాహం జూన్ 1న ఉన్నందున వారి కూతురు వివాహానికి ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ( ప్రభు ) మాట్లాడుతూ.... జాల శ్రీనివాస్ గత 25 సంవత్సరాలుగా పట్టణంలోని ఓ సినిమా థియేటర్‌లో గేట్ కీపర్ గా పని చేస్తూ, చాలి చాలని జీతంతో తమ కుటుంబాన్ని పోషిస్తున్న సందర్భంలో తమ కూతురు వివాహానికి ప్రభు తెలియజేయగా శుక్రవారం తమ కూతుళ్ళ జన్మదినం సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు తావు లేకుండా సామాజిక దృక్పథంతో ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు, నిరుపేదలకు బియ్యాన్ని, భోజనాలను వివిధ రూపాలలో అందిస్తూ వారి సమక్షంలో జన్మదినాలు చేస్తున్నామని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు



వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మాతృమూర్తి గత గురువారం మృతి చెందగా సమాచారం అందుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి తల్లి ప్రమీల, మామిడాల పల్లి గ్రామానికి చెందిన రైతు బంధు సమితి నాయకుడు మ్యాకల సత్తిరెడ్డి తల్లి రాజేశ్వరి లు ఇటీవల మృతి చెందగా మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్, ఎంపిటిసిలు రాంచందర్, మూల రజిత పుల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, బిఆర్ఎస్ నేత తిరుపతి యాదవ్, కొమురయ్య లతో తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి డిగ్రీ కళాశాలలో జిపిఏ 9.8 సాధించిన విద్యార్థిని సంకీర్తన



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలో గీతాంజలి డిగ్రీ కళాశాలలో శుక్రవారం బీకాం సిఏ ఫస్ట్ ఇయర్‌లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని కుందారపు సంకీర్తన జిపిఏ 9.8 ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ వల్కపాటి రాజేష్ కుమార్, సంకీర్తన కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ.... చదువుకునే ప్రతి విద్యార్థిని, విద్యార్థులు దృఢ సంకల్పంతో విద్యను అభ్యసించాలని తమ తమ తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చే విధంగా ఉన్నత ప్రమాణాలతో చదవాలని ఉత్తమ ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కన్న కలలను నిజం చేయాలని, సమయాన్ని వృధా చేయకుండా అహర్నిశలు కృషి చేసి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు ప్రతి విద్యార్థి పొందాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి సభ్యులు పరిష రమేష్, ఆచార్యులు ఆవుల రవీందర్, రాజేందర్, శ్రీనివాస్, శ్యామల, ఆదిత్య, గోపాల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎల్. కమల కుమారి మాట్లాడుతూ.... ఆయుర్వేదం అంటేనే ఆయుష్ ను పెంచే మందులని వారు పేర్కొన్నారు. ఈ మందులు బలానికి, కీళ్ళ నొప్పులకు, దగ్గు, జలుబు, అర్శమొలలు మొదలగు వ్యాధులకు ఆయుర్వేద మందులు ఉచితంగా ఇస్తామని మనం తినే ఆహార అలవాట్లకు కొన్ని తగ్గించుకోవాలని మన ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని మనం తినాలని వారన్నారు. అనంతరం సంబంధిత వ్యాధి గ్రస్తులకు చెక్ అప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆయుర్వేద డాక్టర్ బి. స్వాతి, ఫార్మసిస్ట్ రాచర్ల లక్ష్మణ్, డి. సుధాకర్, గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొడ్రాయి మహోత్సవానికి యుప్ టివి అధినేత లక్షా విరాళం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో వచ్చే నెల 3,4,5 ల తేదిలలో బొడ్రాయి మహోత్సవంలో పోచమ్మ తల్లి ప్రతిష్ఠ జరుగుతున్నందున గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మణ్ తో పాటు గ్రామస్తులు మహోత్సవం గురించి వివరించగా స్పందించిన యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి తమ నాయకుల ద్వారా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఆ గ్రామానికి చేరుకుని లక్షా విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, ప్రభాకర్, నారాయణ, శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి లో కంటి వెలుగుకు హాజరు కానీ వారిని గుర్తించి ఇంటి వద్దనే కంటి పరీక్షలు

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పూర్తిస్థాయిలో ముందుకువెళ్తూ దిగ్విజయంగా పూర్తి చేసుకునే దశలో ఉన్నది. ఈ నేపథ్యంలో ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరంలో కంటి వెలుగు శిబిరానికి రాలేని వారిని గుర్తించి వారి ఇంటి వద్దనే కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించి వారికి



అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు డాక్టర్ చక్రధర్, గ్రామ సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, శిబిరం సిబ్బంది, ఏఎన్ఎం, పాల్గొన్నారు.

# సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయాలు పాటుపడాలి

### - న్యాక్ చైర్మన్ కృష్ణన్ భాస్కర్

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*

నేటి సమాజం విసురుతున్న సవాళ్ళను పరిశోధనలుగా మార్చి వాటికి సరైన పరిష్కారాలను అందించి సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయంలోని ప్రతి ఒక్క విభాగం కృషి చేయాలని నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ సభ్యుల చైర్మన్ డా॥కృష్ణన్ భాస్కర్ అన్నారు. మూడు రోజుల పరిశీలన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన నిష్క్రమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూడు రోజుల తమ కార్యక్రమం విజయవంతంగ ఆముగిసిందని, అన్ని శాఖల యొక్క పనితీరును క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం తమకు దక్కిందని, నూతనంగా ఏర్పడిన విశ్వవిద్యాలయాలు సైతం మెరుగైన ప్రతిభను కనబరచడం ఎంతో అభినందనీయమని అన్నారు. స్ఫూర్తిదాయకమైన నాయతక్వంతోపాటు సుశిక్షితులైన సిబ్బంది వ్యవస్థ నిర్మాణానికి



అవసరం అన్నారు. తెలంగాణసంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన ఆతిధ్యాన్ని కీర్తించారు. నిధుల కొరత, కాంట్రాక్టు సిబ్బంది వంటి తదితర సమస్యలు ఉన్నప్పటికీ మెరుగైన ప్రతిభ కనబరిచారని ఆయన అన్నారు. పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ రిజిస్ట్రార్‌లు తెలిపి వివరాలు వారిని సంతృప్తి నరిచాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, అన్ని శాఖలలో మరింత మెరుగైన ప్రగతిని సాధించాలని ఆయన సూచించారు. పరిశీలన సమయంలో న్యాక్ సభ్యుల తోడ్పాటు, సిబ్బంది సహకారాన్ని వివరించి వారికి కృతజ్ఞతుల తెలిపారు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, ఆచార్యులు అల్వాల రావు, డా॥కవిత శ్రీదేవి, డా॥లక్ష్మీ ప్రభ, పాలకమండలి సభ్యులు డా॥కొప్పుల అంజిరెడ్డి, డా॥ఆకుల రవి, డా॥మిర్యాల రమేశ్, డా॥ప్రేమ్ సాగర్, డా॥మద్దిలేటి, డా॥ఉపేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఆచార్యులు అన్నపూర్ణ, రేఖ, అరుణప్రియ, సరిత, యాదవ రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



మహానాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లి ంగయ్య అన్నారు. శుక్రవారం చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గులాబీ కండువాలు కపప్పుకున్నవారిలో మాజి సర్పంచ్ మేడి నర్సింహ్మ, మార్కెట కమిటి డైరెక్టర్ పర్రె యాదయ్య, గుడుగుంట్ల మల్లికార్జున్, తోట్ల మధు, బర్రె సంజీవ, బోనగిరి నవీన్, పర్రె శ్రీను, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ, ఎంపిటిసి ఏళ్ళ ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, కర్నాటి ఉప్పల్ రెడ్డి, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవ మనుగడ

### ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలి

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*

చెట్లతోనే మానవి మనుగడ అని జీవవైవిద్య జిల్లా కమిటి సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవ వైవిద్య పరిరక్షణ అవార్డు గ్రహీత సురేశ్ గుప్త అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన "జీవ వైవిద్యం పర్యావరణ పరిరక్షణ" అంశంపై ఆవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, చేనేత వస్త్రాలను ఉపయోగించడం, మొక్కటు నాటడం, యోగ ఆసాధన , నవధాన్యాల ఆహారం స్వీకరించడం, సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన కూరగాయల్ని తినాలని ఆయన అన్నారు. చెట్లు తగ్గడంతో ఆక్సిజన్ శాతం తగ్గిందని , శ్వాసకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజం సర్వతోముఖాభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు.



మే 22 జీవవైవిద్య దినోత్సవం, జూన్ 5 పర్యావరణ పరిరక్షణ దినోత్సవాలను పురస్కరించుకుని ప్రజలందరూ విధిగా ప్లాస్టిక్ నిషేధానికి పూనుకోవాలని, తడి పోడి చెత్తలను వేరు చేసి వర్మికంపోస్టును తయారు చేయాలని, నీటిని పొదుపుగా వాడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి గౌడ్ కోరారు. కార్యక్రమంలో డిపిఎం బెనర్జీ, మోహన్ రెడ్డి, మండల సమాఖ్య సభ్యులు, విఓఏలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు

# మృతులకు నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారికి ధైర్యాన్ని కల్పించారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన కాసం లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఆయన లింగయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట మృతులకు నివాళులు అర్పించారు.

# పలువురిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన కాసం లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు. మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మల్లయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# క్రమబద్ధీకరణ నిర్ణయం పట్ల కృతజ్ఞతలు

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధీకరణపై ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించి తగిన ఆదేశాలను జారీ చేసిందుకు గాను ఆయనకు తమ తరపున కృతజ్ఞతలు తెలపాలని భువనగిరి జిల్లా రామన్న పేట మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను కోరారు. శుక్రవారం నార్కట్పల్లి క్యాంపు కార్యా లయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుఛ్ఛాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# మండల అభివృద్ధికి కష్టపడిపనిచేస్తాం

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*



మండల అభివృద్ధికి కష్టపడి పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని నార్కట్‌పల్లి మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్యకు మాట ఇచ్చారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమె ల్యేను మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి కతజ్ఞతలు తెలిపారు.

# జాతర ఏర్పాట్లపై సమీక్ష

### భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి -ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త*

జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య సంబంధిత అధికారులకు సూచించారు. జూన్ 1 నుండి 5 వరకు చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి శ్రీ లక్ష్మీదేవమ్మ మరియు బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ జాతర ఏర్పాట్లపై శుక్రవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాయలంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆయన ఆదేశించారు.



# పాలెం గ్రామంలో గ్రంథాలయం నిర్మాణానికి శ్రీకారం

*నకిరేకల్, మే26, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకవర్గంలోని చైర్మన్ డా. దూదిమెట్ల సొంత గ్రామం పాలెంలో రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత డాక్టర్ కేశవరావు రూ. 10లక్షల నిధులతో గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి గ్రామ ప్రజలందరికి సహకారంతో రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య సమక్షంలో సమావేశం నిర్వహించి చైర్మన్ దూదిమెట్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏకుల కవిత విజయ్, ప్రద్యుమ్నాచారి, తాటిచెట్టు శ్రీనివాస్, చెగోని యాదగిరి, నోముల కేశవరాజు, బొంకురి బిక్షం, ట్రస్ట్ సభ్యులు నోముల మనోహర్, మాజీ ఎంపిటిసిలు యం స్వామి, ఎన్. వెంకటయ్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాటిపాముల లింగయ్య, బొబ్బలి యాదగిరి, బొబ్బలి కిరణ్, టి. రాములు, బొంత మల్లేష్, నోముల తేజ, వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో రైతులకు ఇబ్బంది కల్గించవద్దు

**మంథని - ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన ్యం బస్తాల తరలింపులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని మార్కెట్‌యార్డును సందర్శించిన ఆయన అ క్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి త్వరితగతిన ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్‌మిల్లర్లు సైతం సంపూర్ణ సహకారం అందించాలన్నారు. మిల్లుల్లో దాన్యం నిలువలు ఎక్కువైతే మంథని, వెంకటాపూర్ గోదాంలను ఉపయోగించుకోవాలన్నారు. మంథని చుట్టు పక్కల గ్రామాల రైతుల ధాన్యాన్ని మంథని గోదాంలకు, అదేవిధంగా వెంకటాపూర్ చుట్టుపక్కల గ్రామాల రైతుల దాన్యం వెంకటాపూర్ గోదాంకు తకలించాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు



రాకుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ పెద్దపల్లి అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన మహ్మద్ అబ్దుల్ హై జావీద్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



జమాతే ఇస్లామీ పెద్దపల్లి అధ్యక్షునిగా మహ్మద్ అబ్దుల్ హైజావీద్ రెండవ సారి ఎన్నికయ్యారు. ఈ నెల 15న జరిగిన ఎన్నికల్లో 2023 నుంచి 2025 వరకు రెండు సంవత్సరాల పాటు సంస్థను నడిపించే బాధ్యతను సంస్థ జాతీయ అధ్యక్షులు సాదత్ ఉల్లా హుస్సే హైజావీద్‌కు ప్రకటించారు. జమాతే ఇస్లామీ అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యను ప్రోత్సహించడానికి, వ్యక్తులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, దేశంలో సర్వమత సామరస్యాన్ని పెంపొందించడానికి అంకితమైన ప్రసిద్ధ సంస్థ ఒకు జావిద్ తిరిగి ఎన్నిక కావడం అనేది అతని ఆదర్శవంతమైన నాయకత్వం, నిబద్ధత, సంస్థ ఉదాత్తమైన లక్ష్యం పట్ల అంకితభావానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

## విరాళం అందజేసిన బిజెపి మంథని ఇన్‌ఛార్జి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం లక్కారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయిన శ్రీ కోదండ రామాలయానికి బిజెపి మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి రేండ్ల సనత్ కుమార్ 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శుక్రవారం ఆలయాన్ని ఆయన సందర్శించి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విరాళాన్ని ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

## రైతులకు జరుగుతున్న అన్యాయంపై అధికారులు పట్టించుకోవాలి

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



ధాన్యం కొనుగోలు, అమ్మకాల విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై అధికారులు పట్టించుకోవాలని బిజెపి నాయకులు కౌశిక హరి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా చేతులు ఎత్తేసిందని, మిల్లర్లకు చేయూతనివ్వడం వల్లనే మిల్లర్లది ఇష్టారాజ్యం నడుస్తుందని కౌశిక హరి ఆరోపించారు. తరుగు పేరుతో మిల్లర్లు తమకు తోచిన విధంగా కోతలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. రోజుల తరబడి కల్లాల వద్దనే ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయని, అటు అధికారులు గానీ, ఇటు పాలకులు గానీ పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అధికారులు రైతుల పక్షాన ఇప్పటికైనా స్పందించాలని, తగిన న్యాయం జరిగే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రైతులకు జరుగుతున్న అన్యాయాలపై డిప్యూటీ తహశీల్దార్‌కు మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కౌశిక లతతోపాటు పాలకుర్తి, బసంతనగర్ తదితర గ్రామాలకు చెందిన బిజెపి శ్రేణులు హాజరయ్యారు.

## 14వ వార్డులో పారిశుద్య పనులు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని 14వ వార్డులో ప్రత్యేక పారిశుద్య పనులను నిర్వహించారు. వార్డు పరిధిలోని మురికి కాలువలను శుభ్రం చేసి సమీపంలో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించారు. పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, వార్డు కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ. అంజయ్య, జూనియర్ సహాయకులు పి. రవీందర్, కె. శ్రీదర్ రెడ్డి, ఎన్. అంజయ్య, ఇంచార్జీ సానిటరి సూపర్‌వైజర్ ఆర్. కొమురయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రచ్చపల్లి గ్రామంలో సిసికెమెరాలు, సెంట్రల్‌లైటింగ్ సిస్టం ప్రారంభం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మండలంలోని రచ్చపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను అదేవిధంగా ఎల్ఐసి బీమా గ్రామంగా ఎంపికైన గ్రామం కావటంతో ఎల్ఐసి సంస్థ అందించిన రూ.75వేలతో సెంట్రల్‌లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయగా శుక్రవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాలను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినవని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి ప్రభావిత గ్రామాల గురించి ఏనాడు పట్టించుకోలేదని ముఖ్యంగా మంథని ప్రాంతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న వారు ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికి ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుర్రం



సదానందం, ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్‌వి ప్రసాదరావు, పెద్దపల్లి బ్రాంచ్‌మేనేజర్ పురుషోత్తం, మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి ఆత్మహత్య

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని జయ్యారం గ్రామంలో ఓ మహిళ శుక్రవారం తెల్లవారుజామున బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రింజూ దేవీ ఆమె భర్త దినేష్ గుప్తతో కలిసి గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలోని జయ్యారం గ్రామంలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు. గత సంవత్సరం నుంచి రింజ దేవీ మానసిక స్థితి బాగోలేదు. ఆసుపత్రిలో చూపించిన నయం కాలేదు. జీవితంపై విరక్తి చెంది జయ్యారం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త దినేష్ గుప్త ఫిర్యాదు మేరకు బసంతనగర్ ఎస్ఐ చలువ వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పి చైర్మన్

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లెలపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రాజేశ్వరీ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కేశనపల్లి గ్రామానికి చెందిన పెరుక క్రిష్ణ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత ్తయ్య పటేల్, మాజీ సర్పంచ్‌లు చెలుకల అశోక్ యాదవ్, జక్కుల సదానందం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అనవేన శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు సిగిరి పోశం, జన్నె రాజయ్య తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉంటాం

**రామడుగు ప్రభాతవార్త:**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయటం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తాము జీవితాంతం రుణపడి ఉంటామని జూనియర్ పంచాయితి కార్యదర్శులు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను తన నివాసంలో కలిసి మార్యదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం సుంకె రవిశంకర్ కలిసిన పంచాయితీ కార్యదర్శులు తమ ఉద్యోగ రెగ్యులరైజ్ సమస్యలను చెప్పి ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలని కోరడంతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి రెగ్యులరైజ్ చేయడంలో కీలక పాత్ర వహించారు. ఈ మేరకు మండలానికి చెందిన పంచాయితీ కార్యదర్శులు ముఖ్యమంత్రి కెసిఆర్,



ఎమ్మెల్యే రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వ మతాల వేదిక తెలంగాణ

- హజ్ యాత్రికులకు వాక్సినేషన్ - మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్రకు వెళ్ళే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. హజ్ ఎంతో పవిత్రమైందని ఆర్థిక స్తోమత లేని వారికి సైతం ప్రభుత్వం యాత్రకు వెళ్లే ఏర్పాట్లు కల్పిస్తుందని తెలిపారు. సర్వ మతాల వేదిక తెలంగాణ అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అమలులోని ప్రత్యేక చొరవ తీసుకుంటుందని వెల్లడించారు. అల్లా దయతో దేశంలోని దెయ్యాలను తరిమికొట్టాలని అన్నారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కో ఆప్షన్ సభ్యులు, హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్ మహ్మద్, మైనార్టీ అధ్యక్షులు షౌకత్ అలీ, వాజీద్, అన్సారీ, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఎండల నుండి జాగ్రత్తలు వహిస్తూ పోలీస్ విధులు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అధిక ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే సిబ్బంది, బ్లూ కోర్ట్స్ సిబ్బంది తగు జాగ్రతలు పాటిస్తు పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ అధికారులకు, బ్లూ కోర్ట్ విధులు నిర్వహించే అధికారులకు వాటర్ బాటిల్స్, అంబ్రెల్లా కూలింగ్ గ్లాస్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎండ ఉష్ణోగ్రతలు అధికం ఉన్నందున జాగ్రతలు తప్పని సరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ యాదగిరి, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## టైర్ హ్యాండిలర్ యంత్రాన్ని ప్రారంభించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 కోసం నూతనంగా కొనుగోలు చేసిన టైర్ హ్యాండిలర్ యంత్రానికి జిఎం టి.వెంకటేశ్వర్ రావు స్థానిక బేస్ వర్క్‌షాప్‌లో శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రారంభించారు. ఎంఇఎంఎల్ వారి ఈ టైర్ హ్యాండిలర్ యంత్రాన్ని కోటి 43లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ గౌతం శంకరయ్య, ఎస్ఓటు వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్ తదితరులున్నారు.

## వేడుకల్లో మహిళలు ముఖ్య భూమిక పోషించాలి

- సింగరేణి ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో మహిళలు ముఖ్య భూమిక పోషించాలని ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ సేవా సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సేవా కో ఆర్డినేటర్ దేవ రెడ్డి, సేవా మహిళలు, ఫ్యాకల్టీ మహిళలు రాజేశ్వరీ, లత, క్రాంతి, లత, వెంకట లక్ష్మి, సుజాత, రజిత తదితరులున్నారు.



## ఈదురు గాల్పులతో.. విద్యుత్ తీగల మధ్య చెలరేగిన మంటలు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** భారీగా వీచిన ఈదురు గాల్పులకు మండలంలోని ఒబులాపూర్ గ్రామ శివారులోని రెండు విద్యుత్ స్తంభాల విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తాకడంతో శుక్రవారం మంటలు చెలరేగాయి. కాగా విద్యుత్ స్తంభాలు పక్కన వరిపంట ఉండగా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తాకడంతో చెలరేగిన మంటలు కోత పూర్తయిన వరి పంటపై పడడంతో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి అదుపులోకి తెచ్చారు. కాగా సమీపంలో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తృటిలో అగ్ని ప్రమాదం తప్పింది.

## అందుబాటులో విత్తనాలు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు అందుబాటులో విత్తనాలు ఉన్నాయని పిఎసిఎస్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు 30 కిలోల బస్తాకు 845 రూపాయలని, పెనర్లు కేజీ బస్తాకు 220 రూపాయలని, ఎంటియు 1010 25 కేజీల బస్తాకు 881 రూపాయలని తెలిపారు. కెఎన్ఎం 118 25 కిలోల బస్తా 881 రూపాయలని, బిపిటి 5204 25 కిలోల బస్తా 890 రూపాయలని, యూరియా 267 రూపాయలని, డిఎపి 1350 రూపాలయని, 20-20-0-13 1290 రూపాయలని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, అవసరమున్న రైతులు సంఘ కార్యాయలంలో సంప్రదించాలని సూచించారు.

## బీటీ రోడ్డు పునరుద్దరణ పనులకు భూమి పూజ

- నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి - మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కరీంనగర్ నగరంలో 14.5 కిలోమీటర్లే పరిధిలోని వివిధ కారణాలతో ధ్వంసమైన బీటీ రోడ్డు పునరుద్దరణ పనులకు రూ.5కోట్ల41లక్షలతో పనులు చేపడుతున్నట్లు మంత్రి గంగుల వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి చౌరస్తాలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసిరోడ్డు పునరుద్దరణ పనులకు బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, మంచి నీటి పైపు లైన్ల తవ్వకాలతో చాలాచోట్ల బీటీ రోడ్లు ధ్వంసం అయ్యాయని, వాటి పునరుద్దరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం అడగగానే నిధులు కేటాయించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు వనజ అశోక్‌రావు, నాంపల్లి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అంజాత్, గౌతమ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, డిఈ రవీందర్, ఏఈ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేయాలి

- జడ్‌పి సీఈవో ప్రియాంక



**శంకరపట్నం, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఆదేశాలను తూచా తప్పకుండా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేసి గ్రామాలను సుందర వనంగా తీర్చిదిద్దాలని జడ్‌పి సీఈవో ప్రియాంక సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అంబాలపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఈజీఎస్ పనులను, మొక్కల పెంపకం, నర్సరీని, పచ్చదనం, పారిశుద్ధ్య నివారణ, కాంపోస్ట్ షెడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండి. ఖాజా బషీరొద్దిన్, పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలు పారదర్శకంగా తొలగింపులు చేపట్టాలి

- జెడ్‌పి సీఈవో ప్రియాంక

**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఎన్నికల కమీషన్ ఆదేశం మేరకు ఉత్తర్వుల ప్రకారం పారదర్శకంగా చేర్పులు, మార్పులు, తొలగింపులు ఓటరు జాబితాలో చేపట్టాలని జెడ్‌పి సీఈవో ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులపై వివిధ రాజకీయ పార్టీ అధ్యక్షులు, బాధ్యులతో, సమీక్ష సమావేశాన్ని తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంకు హాజరైన జెడ్‌పి సీఈవో ప్రియాంక మాట్లాడుతూ..... ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు పాటిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి ఓటరు జాబితా తొలగింపులు, చేర్పులు, మార్పులు చేపట్టి ప్రతి ఓటర్‌కు ఓటు హక్కు వినియోగించుకునేలా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, డిప్యూటి తహశీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ లక్ష్మారెడ్డి, వివిధ రాజకీయ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, సయ్యద్ ఆరిఫ్, మెమ్మరెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

